ప్రెసిడెంటు
అమా
హెయిర్ ఆయిల్
ఉపయోగించుడు:
అది కేశములను అభివృద్ధి
చేయును గాని మెదడు
కండ్లు పిటికి పిల్లదనమును
యివ్వగలదు
రతోడ్ ప్రేడింగ్ కంపెనీ,
మాన్యుఫాక్చరింగ్ పెర్ఫ్యూమిస్టు
21: తులంగం వీధి సాకాడుపేట — మదరాసు

ఆంధ్రపత్రిక.

3/6745

The Andhra Patrika, Madras, } Regd No 1118 Vol 33 No 284 WEDNESDAY 5th MARCH 1947 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao

నిప్పు పెట్టెలు
STANDARD MATCH
INDUSTRIES LTD,
MYSORE

పాకిస్తాన్ ప్రతిఘటనకు పంజాబ్ లో సన్నాహాలు

"పరిశ్రమల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అవరోధాలు కల్గింపదు"

భారతవాణిజ్య పారిశ్రామిక సంస్థల సభలో పండిట్ నెహ్రూ ప్రకటన



న్యూఢిల్లీ, మార్చి 3: "ఈనాడు కేంద్రంలో ప్రభుత్వ బాధ్యతల నిర్వహిస్తున్న ప్రభుత్వం తరఫున నేను నూట్లాడగలిగినంత వరకు భారత పారిశ్రామిక కాభివృద్ధిని యితోధికంగా ప్రోత్సహించడం యీ పరిశ్రమల్లో మానవశక్తిని సమధికంగా వినియోగించడం యిదే యావత్తు ప్రభుత్వ విధానమని నేను చెప్పగలను. కేంద్రప్రభుత్వంలో యివ్వాళ నేనున్నా, లేకపోయినా, దేశీయ పరిశ్రమలను ఉత్పత్తిని ప్రోత్సహించడం వినా ప్రభుత్వానికి వేరుమార్గం లేదని నేనుకూడా ఆమార్గాన్నే తప్పక అనుసరిస్తానని మీరు తెలుసుకోవాలి" అని భారతప్రభుత్వ ఉపాధ్యక్షుడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ యివ్వాళ భారతీయ పారిశ్రామిక వాణిజ్యమండలి వార్షిక మహాసభలో ప్రారంభోపన్యాసం చేస్తూ కేంద్రప్రభుత్వ బడ్జెటు ప్రతిపాదనలు ఉదహరించి సైద్ధాంతికంగా అన్నాడు.

"ప్రభుత్వంలో నేనుకూడా ఒక సభ్యుణ్ణవడంచేత ప్రభుత్వ బడ్జెటు ప్రతిపాదనలకంటే నే నిక్కడ వ్యక్తపరచడం సముచితమయిన పనిగాదు. ఈ విషయంలో నా సహచరుడైన ఆర్థిక శాఖాసభ్యునితో మీరు సంప్రదిస్తారని నాకు తెలుసు. కాని నేను మీకు చెప్పదలచింది మేము ఈ ప్రతిపాదనలను మీరు విశాలదృక్పథంతో పరిశీలించాలని. గెండవది మా లో మా కు అంగీకారముండవచ్చు, లేకపోవచ్చు, అది వేరే విషయం. యీ విషయంలోనూ ప్రభుత్వబాధ్యత నిర్వహణకు సంబంధించిన తదితర విషయాల్లోనూ, పీలైనంత సన్నిహిత సహకారంతో పనిచేయాలనే మా ఆశయం.

పరిశ్రమలయెడ ప్రభుత్వవైఖరి

ప్రజ్ఞావంతమైన సలహాను మీ రిచ్చే యెడల ఆర్థికశాఖాసభ్యుడు దానిని తప్పక స్వీకరిస్తాడు. (నవ్వు) ఇది యింకా బాగా చేయవచ్చునని గాని, లేక యిది దేశారిష్ట దాయకంగా ఉందనిగాని మీరు సూచిస్తే తత్ఫలితంగా ఆయనలో మార్పు రావచ్చు. మీరు సూచించిన దాని విషయమై ఆయన తగినరీతిగా ఆలోచించి తాను చేరదలచిన లక్ష్యానికి యే విధంగా అడ్డురాకుండా, ప్రజల క్షేమానికి యే విధంగా భంగకరం గాకుండా తన విధానాన్ని ఆయన సరిదిద్దుకోగలవనడం నిస్సంశయం. ఎవరికీ హక్కులను భంగపరచాలని, ఎవరూ ఆశించడం లేదు. ఈ ప్రభుత్వంగాని లేక ప్రభుత్వంలోని యే సభ్యుడయినాగాని, దేశీయ పరిశ్రమలను నాశనం చేయ పూనుకొన్నాడని మీరు ఊహించడం వ్యర్థమైన పని. అంతేగాదు, అలా ఊహించడం వల్ల మనం సేవం చేసినవాళ్ల మవుతాము? అందుచేతనే, పరిశ్రమలను ఉత్పత్తిని యితోధికంగా అభివృద్ధి చేయడమే మా ఆశయమని నేనంగీకారంగా చెప్పవలసి వచ్చింది. ఇందుకుగాను అవసరమయిన, సాంకేతిక శాస్త్రీయ, సౌకర్యాలు, విద్యు

(2-వ పేజీ చూడుడు)

కలకత్తాకు గాంధిజీరాక

ప్రధానితో దీర్ఘచర్చలు

కలకత్తా, మార్చి 3: గాంధిజీ ఈరాత్రి 9-30 కు సోదేపూర్ ఆశ్రమం చేరుకున్నారు. గాంధిజీ ముందు కార్యక్రమం ఏమీ నిర్ణయంకాలేదు. అయినా రేపు సాయంత్రంలోపున బీహార్‌కు బయలుదేరరని తెలుస్తున్నది.

బెంగాల్ ప్రధాని గోష్ఠి

కలకత్తా, మార్చి 4: బెంగాల్ ప్రధాని హుసేన్ సురవర్దీగారు గాంధిజీని ఈ ఉదయం కలుసుకొన్నారు. వీరి సంభాషణలు గంటంబావు జరిగినవి. సంభాషణల అనంతరం తాము అనేక ప్రధాన విషయాలను చర్చించామని సురవర్దీ తెలియజేసారు. గాంధిజీ ఈ రాత్రికి భక్కడనుంచి బీహార్ బయలుదేరవచ్చును.

సిక్కు రాష్ట్రస్థాపనకు కృషి చేయాలని కర్తార్ సింగు హెచ్చరిక

మంత్రివర్గం ఏర్పాటుచేయుటకు లీగ్ నాయకుని కృషి



మాస్టర్ తారాసింగ్



భీమ్‌సేన్ సచార్

లాహోరు, మార్చి 3: పంజాబు రాష్ట్రములో కేవలము ఏకవర్గ మంత్రివర్గము ఏర్పాటుచేస్తున్నందుకు నిరసనము తెలియజేయడానికి "పాకిస్తాన్ నిరసనదినము" గా మార్చి 11వ తేదీ జరుపవలెనని పంజాబు శాసనసభా సభ్యుడు గోపీచంద్ భార్గవ ఈరోజున బహిరంగసభలో ప్రకటించినాడు. పాకిస్తాన్ నిరసించడానికి ఒక మహాజన సమావేశమున్నూ ఉత్తరత్రా ఏర్పాటుచేయవలెనని కూడా చెప్పినాడు. ఈ బహిరంగసభలో అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగునున్నూ పబ్లిక్ వర్కు మంత్రి చౌదరి లాల్ చాంద్ సింగునున్నూ ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ సభ్యుడు ప్రతాపసింగునున్నూ ఉపన్యసించినారు. పాకిస్తాన్ నిరసనదినమున స్కూళ్లను విద్యార్థులు బహిష్కరించవలెననీ, దుకాణములు యింకా తెరవరాదనీ సంస్థలవారు ఆరోజున పనిచేయడమే మానివేయవలెనని జాతీయపతాకాలను లేవనెత్తి బహిరంగ సభలు చేయవలెననీ గోపీచంద్ భార్గవ చెప్పినాడు. పాకిస్తాన్ స్థాపనము సాగకుండా సిఖ్కులు పోరాటము సాగించవలెనని మాస్టరు తారాసింగు చెప్పినాడు. చౌదరిలాల్ చాంద్ సింగు మాట్లాడుతూ అహింసాయుతముగా మనము పోరాటము సాగించవలసిఉంది. మనము పోరాటము సాగించవలసినది ముస్లిములతో కాదు. ముస్లిముల లక్ష్యము అయిన పాకిస్తానుతో పోరాటము సాగించవలసి ఉంది; అని చెప్పినాడు. "హిందూ సిఖ్కు రాష్ట్రము పంజాబులో ప్రత్యేక

(2 వ పేజీ చూడుడు)

బ్రిటన్-ఈజిప్టు సంబంధాలు

భద్రతాసంఘానికి పిర్యాదుచేయ నొక్రాషీ పాషా ప్రభుత్వ నిర్ణయం

కైరో, మార్చి 3: తనకు బ్రిటన్ తో ఒడంబడిక విషయమై ఏర్పడిన వివాదము ఈ జిప్టు మి. రా. వ్యవస్థ భద్రతా మండలికి నివేదించ నిర్ణయించుకుందని ప్రధాని నొక్రాషీ పాషా నేడొక పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించాడు.

ప్రధాని ప్రకటన యొక్క సారాంశం ఇది: "ఒడంబడికకు సంబంధించిన రెండు ప్రధానాంశాలపై ఈ జిప్టుకు సంతృప్తికరమైన సమాధానం లభించక పోయినందువల్లనే అనేక మాసాలుగా జరుగుతూవచ్చిన ఈ రాయబారాలను ఆఖరికి విరమించవలసి వచ్చింది. ఈ రెండు అంశాలు ఏమిటంటే ఒకటి, ఈజిప్టునుండి బ్రిటిషు సేనలను ఉపసంహరించడం; రెండు ఈజిప్టు సూడాన్ల ఐక్యతను కాపాడడం. బ్రిటిష్ సేనలను తక్షణమే ఉపసంహరించాలని ఈజిప్టు కోరుతున్నది; సూడాన్, స్వయం పరిపాలనకు తయారు చేయగలంతవరకైనా, సూడాన్ యాజమాన్యాన్ని మళ్లీ వెనకటి లాగా ఈజిప్టుకే అప్పగించి వేయవలెనని మా అభిప్రాయం. ఈజిప్టు సూడాను ఐక్యం కావాలని ఈజిప్టు ప్రజలు సూడాన్ ప్రజలు ఉత్కంఠతో కూడా వాంఛిస్తున్నారు. కాని బ్రిటిష్ వారు సూడాన్ ప్రజలను పురికొల్పి సూడాన్‌ను ఈజిప్టులో చేర నివ్వకుండా చెయ్యడానికి ప్రయత్నిస్తున్నారు.

అధికారప్రదానవాగ్దానం

బ్రిటిష్‌ప్రభుత్వప్రకటనకు కామన్సులో ప్రతికూలపక్ష సవరణ ప్రతిపాదన

లండన్, మార్చి 4: బాధ్యతాయుత భారతీయులకు పరిపాలనాధికారాన్ని 1948 జూన్, లోపుగా అప్పగించవలసిన బ్రిటిష్ కార్మిక ప్రభుత్వ విధానానికి కామన్సుసభలోని ప్రతికూలపక్షంవారు ఒకసవరణను ప్రతిపాదించడానికి సంకల్పించారు. ఈ సవరణపాఠం కూడా తయారైంది. మార్చి 5-వ తేదీ బుధవారం నాడు, గురువారం రాత్రికూడా బ్రిటిష్ ప్రభుత్వవిధానాన్ని కామన్సుసభ చర్చిస్తుంది. చర్చ జరిగేతేదీలను ప్రధాని ఆట్లీ ఫిబ్రవరి 20 వ తేదీనే ప్రకటించాడు.

సవరణ పాఠం

"క్రమబద్ధమైన పద్ధతిన భారతదేశంలో సాధ్యమైనంత త్వరలో స్వపరిపాలనా స్థాపనకు ఏర్పాటుచేయవలసిన జే మాసంకల్పమ నిపునరుద్ఘాటిస్తూ ఏదో తమకు తోచిన ఒక తేదీని నిర్ణయించి ఆ తేదీనాటికి పరిపాలనాధికారాన్ని భారతీయులపరం చేయదలచిన ఈ ప్రభుత్వ ప్రకటనకు మేము ఆమోదించలేకపోతున్నాము. ఈ విధంగా తేదీని నిర్ణయించడంవల్ల ఐక్యభారత దేశానికిగాని విభజన భారత దేశానికిగాని సముచిత రాజ్యాంగ విధానం తయారయే అవకాశానికి ప్రతిబంధకం కలుగుతున్నది. ఇంతేగాక ఈ విధంగా తేదీని నిర్ణయించడంలో మైనార్టీ వర్గాల విషయంలో నిర్వహిస్తామని చెబుతూవచ్చిన బాధ్యతలను తృణీకరించడమవుతున్నది. మైనారిటీ ఇండియన్, సివిల్ సర్వీసు వారికి ఉద్యోగాలు నిలుస్తవనే నమ్మకాన్ని గాని, రగిన పరిహారాన్ని గాని బ్రిటిష్ ప్రకటన పొందుపరచలేదు. భారతదేశం ఎదుర్కొనబోతున్న ఈ చారిత్రక ఘడియలలో ఆ దేశానికి మన సహాయంగాని, సంబంధం లభ్యమవుతుందని కూడా ఈ ప్రకటన చెప్పడంలేదు."

ఈ సవరణపై చర్చిల్ ఆంథోనీ ఈడెన్ సర్ జాన్ ఎండర్సన్, ఆర్. ఏ. బట్లర్ లార్డు వింటర్టన్, గాడ్ ఫ్రెనికల్సన్ గారలు సంతకాలు చేశారు.

ప్రతికూలపక్షం తరఫున చర్చలో చర్చిల్, సర్ జాన్ ఎండర్సన్, బట్లర్ గారలు ప్రధాన ఉపన్యాసకులుగా వుంటారు. అట్లీ, క్రిప్స్, ఏ. వి. అలెగ్జాండర్లు ప్రభుత్వం తరఫున మాట్లాడే వారిలో ముఖ్యులు. ప్రభుత్వం తరఫున ప్రతిపాదనను క్రిప్స్ ప్రవేశపెడతాడు.

కామన్సుసభలో కార్మికపక్షానిదే మెజార్టీ కాబట్టి తమ ప్రతిపాదన వీగిపోవడానే నమ్మకం ప్రభుత్వానికి వున్నది. లిబరల్ పార్టీ తరఫున క్లిమెంట్ డేవిస్, హోవర్డ్, కెనెడీ గారలు ప్రభుత్వాన్ని బలపరుస్తూ ఉపన్యసిస్తారు.

భారతదేశానికి పర్యవసానంగా పరిపాలనాధికారాన్ని ఇచ్చివేయడానికి బిలుగా పార్లమెంటులో జరిగిన శాసనాన్ని నిర్మించేటందుకు ఈనెల 25 వ తేదీ సమావేశం చేస్తుంది.

మద్రాసు మంత్రివర్గ విషమస్థితి

ప్రధానికి కృపలానీ లేఖ?

చెన్నపురి, మార్చి 4: మద్రాసు రాష్ట్ర సభల కాంగ్రెసు పక్ష సమావేశమునకై మహాజ్ఞానైన శంకర్‌రావు దేవుగారు తమ నివేదికను సమర్పించిన మీదట ప్రధాని ప్రకాశంగారికి కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్య కృపలానీగారు ఒక లేఖను వ్రాసిరని లాబీలలో అనుకొనుచున్నారు: శాసన సభ్యులలో అధిక సంఖ్యాకులు వారి నాయకత్వమును వద్దన్నారు కావున మీరు రాజీనామా నిచ్చుట యుక్తమని ఆలేఖా సారంశమైనట్లు గూడా చెప్పుచున్నారు. కాని ప్రధాని సన్నిహిత వర్గములలో విచారించగా ఇంతవరకు అట్టి జాబు ఏమియు రాలేదని చెప్పుచున్నారు.

"వారినే అడగండి"

నేడు ప్రధాని ప్రకాశంగారిని పత్రికా విలేఖరులు "కాంగ్రెసు అధ్యక్షులు వద్దనుండి మీ కేమయిన జాబు వచ్చినదా" యని ప్రశ్నింప, "అడగండి" అని బదులుచెప్పిరి. వచ్చినట్లుగాని, రానట్లుగాని చెప్ప వల్లకుండిరి.

శాసనసభలో విశ్వాసరాహిత్య తీర్మానము

ప్రధాని ప్రభృతులు ఢిల్లీనుంచి వెళ్లిపోవడానికి పూర్వరాగలదని ఎంచుచున్నారు. శ్రీ కళావెంకట్రావుగారు కాంగ్రెసు నెగ్గలతో తమ పదవిని తెలుపుటకు రేపు విమానములో బయలుదేరి ఢిల్లీ వెళ్లదలచినారు. అధికసంఖ్యాకులైన కాంగ్రెసు శాసనసభ్యుల అభిప్రాయమునకు విరుద్ధముగా ప్రధాని పట్టించుచుమా రాజీనామానిచ్చ నిచో బడ్జెటుపై సామాన్య చర్చజరుగుటలోనే విశ్వాసరాహిత్య తీర్మానము ను ప్రతిపాదించుటకు ప్రత్యర్థులు నిశ్చయించుకొన్నారు.

మార్చి 22-వ తేదీన భారతదేశానికి కొత్తవైస్రాయి మౌంట్ బాటెన్ రాక

న్యూఢిల్లీ, మార్చి 3: కొత్త వైస్రాయి లార్డు లూయిస్ మౌంట్ బాటెన్ మార్చి 22-వ తేదీన విమానంలో న్యూఢిల్లీకి రాబోతున్నాడని అధికార ప్రకటన తెలియజేస్తున్నది. ప్రస్తుతం వైస్రాయిగా పనిచేస్తున్న ఫీల్డు మార్షల్ వేవెల్ మార్చి 23-వ తేదీన న్యూఢిల్లీనుంచి విమానంలో ప్రయాణమై వెళ్లిపోతాడు.

మౌంట్ బాటెన్ ఇంగ్లండులో సరిగా ఏ తేదీన బయలు దేరేదీ ఇంకా తెలియడంలేదు.

వ్యవధిపట్టే సూచన

భారతదేశ పరిపాలనాధికారాన్ని పర్యవసానంగా భారతీయుల హస్తగతం చేయడానికి ఏపథకాన్ని అనుసరించేదీ బహుశా కొన్ని నెలలవరకూ బయటపెట్టకపోవచ్చునని అన్ని విషయాలు బాగా తెలిసిన లండన్ వర్గాలవారు స్పష్టపరుస్తున్నారు.

భారతస్వాతంత్ర్యప్రదానానికి పర్యవసానంగా ఒక ఏర్పాటును పూర్తిగా ఆచరణలో పెట్టడానికి ముందు, బ్రిటిష్ ప్రభుత్వంవారు తాము ఫిబ్రవరి 20 వ తేదీన పార్లమెంటులో ప్రకటించిన విధానంపట్ల భారతరాజకీయదళాల వైఖరి ఏవిధంగా వున్నదీ పరిశీలిస్తారని లండన్ నుంచి వచ్చిన ఒక వర్తమానం తెలియజేస్తున్నది.

రాజ్యాంగ రచనవిషయంలో కూడా రాజకీయపక్షాలధోరణి ఎలా వున్నదీకూడా బ్రిటిష్‌ప్రభుత్వం పరిశీలిస్తుంటుంది.

ఏది ఎలాగైనప్పటికీ, కొత్తవైస్రాయి భారతదేశానికి వచ్చి, పరిస్థితిని పూర్తిగా మదింపుజేసుకొని, అధికారం భారతీయులకు హస్తగతం చేయడానికి ఫలప్రదంగా శీఘ్రకాలంలో పనిచేసే ఒకపద్ధతిని బ్రిటిష్ ప్రభుత్వానికి సూచించేవరకూ అధికారం బదలాయింపుపద్ధతి ఆచరణలోకి రాదు.

బ్రిటిష్ సేనలు ఈజిప్టునుండి వెళ్లిపోవాలి

ఈజిప్టు ప్రధాని నొక్రాషీ పాషా

కైరోలో ఈ నెల 3 వ తేదీన ఈజిప్టు ప్రధాని నొక్రాషీ పాషా ఈ ఫోటో తీయించుకొన్నారు.



కోప్రాన్ కెమికల్ కంపెనీ, బొంబాయి.
మద్రాసు డిస్ట్రిబ్యూటర్లు:
ఓరియంటల్ మర్కంటైల్ ఏజన్సీ, 99-A, ఆర్మీనియన్ వీధి.

లాహోరులో పోలీసుకాల్పులు

హిందూ సిఖ్కు విద్యార్థుల సంఘర్షణ

లాహోరు, మార్చి 4: ఈ రోజుమధ్యాహ్నము గోల్ బాగు ప్రాంతాలలో సిఖ్కు, హిందూ విద్యార్థులకున్ను లాహోరు పోలీసువారికిన్ని పెద్ద సంఘర్షణము అయి విద్యార్థులకున్ను పోలీసులకున్ను గాయాలు అయినవి. పోలీసులమీద విద్యార్థులు రాళ్లుగుప్పినారు. పోలీసు లాఠీఛార్జీ చేసి తుపాకులు పేల్చినారు. ఎంతమందికి గాయాలు అయిందిన్నీ యింకా వివరాలు తెలియలేదు.

ఈ రోజున హిందూ విద్యార్థులున్ను సిఖ్కు విద్యార్థులున్ను పాఠశాలలుకు పోవడము మానివేసి గోల్ బాగ్‌లో పాకిస్తాన్ నిరసనసభ చేయడానికి తలపెట్టినారు. పోలీసులు అక్కడ సమావేశమయిన విద్యార్థులను వెళ్లిపొమ్మని ఉత్తరువులు చేసినారు.

విద్యార్థులు అక్కడనుంచి వెళ్లిపోవడం వల్ల పోలీసులు లాఠీప్రయోగానికి పూనుకొన్నారు. అప్పుడు పోలీసువారిమీద విద్యార్థులు రాళ్లవాన కురిపించారు. పోలీసులు తుపాకులు ప్రేల్చడము మొదలుపెట్టినారు. పోలీసుల మోటారుకార్లు అద్దాలు తలుపులను విద్యార్థులు పగలగొట్టినారు. ఇరవైమంది విద్యార్థులకు గాయాలు అయినట్లు తెలుస్తూఉంది. అందులో ఆరుమందికి ప్రమాదమయిన గాయాలు అయినవి. ముప్పయిమంది పోలీసులకు గాయాలు అయినట్లున్నా తెలుస్తూఉంది.

పార్టీలో ముఠాలు

వ్రాతపూర్వక వాగ్మూలాలు

మదరాసు, మార్చి 4: పార్టీలో ముఠాలనుగూర్చి నిన్నా, నేడూగూడా ప్రధాని ప్రకాశంగారు విచారణ జరిపారు. శ్రీ విశ్వనాథంగారు హాజరై యున్నారు.

నెల్లూరుజిల్లా శాసనసభ్యులు శ్రీ వెజవాడ గోపాలరెడ్డి, బద్దెపూడి నారాయణరెడ్డి మున్నగువారు మంత్రిపర్గ పాలనలోపల వ్యతిరేకముగా కరపత్రములు వేసినవనియు, ఈ ప్రభుత్వము పడిపోవునని గోపాలరెడ్డిగారిని బలపరచవలె ననియు అందు తెలిపిరనియు సాక్ష్యులు తెలిపిరి.

చిత్తూరు, నెల్లూరు కాంగ్రెసువారు కొందరు నేడు విచారణలో వ్రాతపూర్వకమైన సాక్ష్యమును బాధలుచేసిరి.

సర్వజిన్నామ సంవత్సర పంచాంగం
ఋతువునకి గాని అతువునకి గాని పంచాంగము చూడని హిందువు ఉండరు. ప్రతి హిందూగృహానికీ తప్పనిసరి వస్తువు పంచాంగము.
దైవజ్ఞభూషణ
బ్రహ్మశ్రీ పిడపర్తి కృష్ణమూర్తిశాస్త్రులు
గారిచే గుణింపబడినది.
ఆంధ్రపత్రికా పంచాంగం
1000 కి రు. 250/-
100 కి రు. 27/8/-
వెల 1-కి రు. 0-5-0
ప్యాకింగ్ పోస్టేజి ప్రత్యేకము.
ఆర్డరుతో పాటు, సగం వైకం అడ్వాన్సుగా పంపవలెను.
వివరములకు:
మే నే జ రు,
ఆంధ్రపత్రికా కార్యాలయము మద్రాసు

ప్రకటన

రాజంపేటలో మా ఆంధ్ర దినపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతి మాసపత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు 5-3-47 మొదలు శ్రీమాట్లి కృష్ణమూర్తిగారి స్థానే శ్రీ వి. సుబ్రమణ్యంగారిని మా న్యూస్ వెండరుగా నియమించియున్నాము.

మేనేజరు.

గంటల పంచాంగం

వ్యయ సం॥ ఫాల్గున శు॥ త్రయో॥ 1947 సం॥ మార్చి 5 బుధవారం బు॥ త్రయో॥ ప 1-31 ఆర్రే సా 6-48 వర్జ్యం ప 8-29 ల 9-57 కు.

శు॥ చతుర్దశి మార్చి 6 గురువారం సం॥ చతుర్దశి ప 10-59 ముసు సా 5-3 కేవర్జ్యం 7-24 కు.

ఆంధ్రపత్రిక

వ్యయ సం॥ ఫాల్గున శు॥ త్రయో॥ బుధవారము

పారిశ్రామిక అభివృద్ధి—కేంద్రప్రభుత్వ వైఖరి

తాత్కాలిక ప్రభుత్వ ఉపాధ్యక్షుడు పండిత జవహర్‌లాలు నెహ్రూ భారత వాణిజ్య పారిశ్రామిక సంఘమునందిచ్చిన ఉపన్యాసమునందలి అంశములు గమనింపదగినవి. భారత ఆర్థిక పారిశ్రామిక అభివృద్ధిపట్ల, కేంద్ర ప్రభుత్వము అనుసరింపదలచిన విధాన స్వరూప వివరములు తెలుపక పోయినప్పటికి వారు ఏ భావముతో, ఏ దృక్పథముతో వ్యవహరించవలసియుండునో తెలియజెప్పిరి. ఆ సందర్భమున నెహ్రూగారు సూచించిన అభిప్రాయముల నెవరూ కాదనజాలరు; తప్పపట్టజాలరు. "నే నీ సమస్య లన్నిటినీ వాటి విశాలరూపంలో గ్రహించుటకు, ప్రయత్నిస్తాను." అని నెహ్రూగారు చెప్పిరి. శాస్త్రజ్ఞులు, సామాన్యులుకూడ ఇదే దృక్పథముతో సమస్యలను పరిశీలించి లక్ష్యముల నేర్పరచుకొని వాటి సిద్ధికి పాటుపడుట అవసరము.

కేంద్రప్రభుత్వ బడ్జెటు ప్రతిపాదనలగురించి పారిశ్రామిక ప్రముఖుల విమర్శలకుకూడ సందర్భము ననుసరించి సమాధానమిచ్చిరి. పరిశ్రమల వృద్ధికి హాని చేయుట ప్రభుత్వోద్దేశము కాదని, నిజమునకు వాటి అభివృద్ధికి తగిన సదుపాయములను కలిగించుటే తమ ఉద్దేశమని, ప్రభుత్వము తప్పుమార్గ మవలంబించినట్లు తోచిన దానిని మార్చుకొనుటకు ప్రయత్నించెద మనుచూ ఈ విధముగ తెలిపిరి. "ప్రజాప్రభుత్వమని తన పేరును సార్థకపరచుకొనుటకు గాను, ప్రజాభిప్రాయాన్ని కాదని వ్యవహరింప జాలదు. ప్రజేచ్ఛను గమనింపవలసియున్నది" అని "ప్రజేచ్ఛ అనునది ఏదో గ్రహించుట కష్టము. ప్రజాభిప్రాయమునకు నేను అనుకూలముగ వ్యవహరించుటలేదని తెలిసికొనిన తక్షణము ఏ ఉద్యోగములోగాని, ప్రభుత్వములోగాని నాకు స్థానముండదు. అయితే ఈ సందర్భములో అనేక విషయములను సమన్వయపరచవలసి యుంటుంది. నూటికి నూరు పాళ్లు నిర్దుష్టమైన మార్గమును అనుసరించుటకు దానిని వెంటనే తెలిసికొనుట అంత తేలికయిన పనికాదు." అని నెహ్రూగారు తెలిపిరి. దాని అంతరార్థమును భారత వాణిజ్య పారిశ్రామిక సంఘ సభ్యులు గ్రహించి యుందురనుటకు సందేహములేదు. "నేను కొంత భారమనిపించినా, దానిని సహించి, శీఘ్ర అభివృద్ధికి తోడ్పడుట, ప్రజానీకానికి సంతోషంగానూ, హితంగానూ ఉన్నదన్న పద్ధతిని అవలంబించి రేపు మరింత భారమును నెత్తిన వేసికొనుటకన్న ఉత్తమము." అన్నదాని తాత్పర్యమునుగూడ గ్రహించి యుందురు. ఏది ఎట్లున్నప్పటికీ, కేంద్రమున ఏ ప్రభుత్వమున్నా "పారిశ్రామిక అభివృద్ధికి, ఉత్పత్తికి అన్నివిధములా తోడ్పడకతప్పదు. మేము తప్పక ఆ మార్గమును అవలంబించ దలచినాము" అనుటవల్ల పారిశ్రామికులకు భయ మనవసరము.

జాతీయ నిర్మాణ పథకముల గురించి, నెహ్రూ గారి వివరణ సంస్తవనీయమై, సర్వత్రా అంగీకారయోగ్యమై యున్నది. జాతీయ నిర్మాణమనునది వినబడని సమయముండదు. అది ఒక నినాదముక్రింద పరిణమించినది. పథకములను నిర్మించుటకు ఏ లక్షణములుండవలెనో వారు బహుచక్కగ వివరించిరి. "పథకమును నిర్మించుటనగా మనము ఆశించుచున్న లక్ష్యము, స్వరూపము తెలిసియుండవలెను. ఏ విధమైన సంఘమును నిర్మించ దలచితిమో ఎరిగియుండవలెను. వాటిసిద్ధికి సమరస భావముతో, ఎగుడు దిగుడు లేకుండా ఏకకాలమందే అన్ని రంగములందు అభివృద్ధిని సాధించుటకు కృషిచేయుట అవసరము. అలాకాక, ఏ ఒక్క రంగమందో ముందుకు చొచ్చుకొనిపోయి మిగిలిన రంగములందు వెనుకపడిపోయిన ముందుకుపోయినదానివల్ల ప్రయోజనము లేకపోవుటే గాక, దాని గమనముకూడ స్తంభించిపోగలదు." కాబట్టి జాతీయ నిర్మాణ పథకమనునది మొన్న ఖజానా సభ్యుడు లియాఖతాలీఖానుగారు చెప్పినట్లు ప్రాంతీయముగ గాక యావద్దేశమునకు సంబంధించినదిగ నుండవలెను. పండితనెహ్రూ చెప్పినట్లు ఏ రాష్ట్రముయొక్క అభీష్టమునకు వ్యతిరేకముగా ఒక పథకమును అంటకట్టుట సాధ్యము కాకపోవచ్చును. కాని రాష్ట్రరీత్యా జరిపిన జాతీయనిర్మాణ మనునది నిష్ప్రయోజనము కాకమానదు. దానికి పండిత నెహ్రూ ఉదాహరణగా తెలిపిన దామోదరలోయ స్కీమే నిదర్శనము. అది బెంగాలుదికాదు. బీహారుది కాదు. ఉభయులకు చెందినది. మనరాష్ట్రమున మాచ్‌కండ్, తుంగభద్ర స్కీములుకూడ తాత్కాణములుగ ఎంచవచ్చును. దానివల్ల, కొన్ని ప్రాంతములు పారిశ్రామికముగ వెనుకపడి యున్న కారణముగ వాటికి ముందు ప్రాముఖ్యత ఇవ్వవలెనను ఖజానాసభ్యుని అభిప్రాయ మసమన్వయమైనది కాదని వ్యక్తమగుచున్నది. సంపద అభివృద్ధికి అవకాశమున్న ప్రతిప్రాంతమునందు కృషిచేయుట అవసరము. దేశ ఆర్థికనిర్మాణమును సమన్వయపరచుట ముఖ్యముగ ఎంచవలెనుగాని, ఒకప్రాంతము ఇదివరకుఅభివృద్ధి చెందినదనుకారణముననదానిని ప్రస్తుతము నిరోధింపవలెననుటలో అర్థములేదు. బహుశః తాము పాకిస్థాన్‌గా ఏర్పడవలెనన్న ప్రాంతమును ముందుగా అభివృద్ధి పరచవలెనని ఖజానాసభ్యుని అభిప్రాయమేమో? నిర్మాణాధికారము యూనియన్ ప్రభుత్వమున కుండవలెనను కాంగ్రెసుకోరిక సమంజసత్వము ఇపుడు తెలియవచ్చినదనిన అతిశయోక్తికాదు. దేశరక్షణ అనుసరించి కూడ పారిశ్రామిక అభివృద్ధిని అన్నిప్రాంతములకు ఏకకాలమందు విస్తరింపచేయవలసియున్నది.

పండితనెహ్రూగారు చెప్పినట్లు ఉత్పత్తి అత్యవసర విషయమైనప్పటికి సంపకముకూడ అంత ప్రధానమైనదే. మొదటి దానికి ప్రభుత్వము ప్రోత్సాహ మిచ్చినపుడు దాని సంపకముకూడ న్యాయముగ జరుగునట్లు చూచుటకు బాధ్యత వహించవలసి యున్నది.

పెద్దఎత్తు పారిశ్రామిక అభివృద్ధికి గృహపరిశ్రమల పెంపుకు పరస్పర విరుద్ధభావము లేదను నెహ్రూగారి ఉద్ఘాటనను, ముఖ్యముగ ఈ శాస్త్రి మంత్రివర్గము గమనించుట అవసరము. భారత దేశము పారిశ్రామికముగా అభివృద్ధి పొందుటకు ప్రోత్సహించుటే కేంద్ర ప్రభుత్వ సంకల్పమని నెహ్రూగారు తెలియజేసిరి. కాకపోయిన కొన్ని సందర్భములలో పునరావృత్తం రావచ్చును. కాని అది సర్దుపాటుకు సంస్కరణకు అతీతమైనది కాదు. కావలసినది ఉన్న జనసంఖ్య శక్తివంతటినీ వినియోగించుటే. అది పథక నిర్మాణముద్వారా సాధింప వచ్చును. అంతేకాని కొన్ని అత్యవసర పరిశ్రమల విస్తరణను నిరోధించుటవల్ల కాదు. ఒక రాష్ట్రము తనకు తానై ప్రత్యేక విధానమును అనుసరించుటవల్లనూ కాదు.

నెహ్రూ ప్రకటన

(1 వ పేజి తరువాయి)

శక్తి సరఫరా మొదలునవాటి నన్నింటిని ఎక్కువగా పరిశ్రమలకు, ఉత్పత్తికి కల్పించాలనే మా కోరిక. "మేమేదైనా తప్పు చేశామని తెలుసుకొంటే, దానిని వెంటనే సరిదిద్దుకొంటాం. ఇది ప్రజాప్రభుత్వం, ప్రజల అభీష్టాలకు దూరంగా ఉండలేదు. తన బాధ్యతా నిర్వహణలో, ప్రజావాణినే యీ ప్రభుత్వం ప్రతిధ్వనింప జేయాలి (వినుడు వినుడు) కాని ప్రజల అభీష్ట మేమిటో తెలుసుకోవడం చాలా కష్టం (నవ్వు) ప్రభుత్వంలో నేను సభ్యుడుగా ఉన్నప్పుడు, ప్రజాభీష్టానికి నేను ప్రాతినిధ్యం వహించడం లేదని గాని, లేక ప్రజావాంఛలకు భిన్నంగా వ్యవహరిస్తున్నానని గాని నేను తెలుసుకొన్న లక్షణమే నాకు ఆ ప్రభుత్వంలో నే గాదు, యే ఆఫీసులో గూడ స్థానం ఉండదు.

ఉత్పత్తినిఅధికంచేయుడమే లక్ష్యం

ఈ సంవత్సరం బడ్జెటులో పెద్దలోటును గూడ మన మెదుర్కొనవలసివచ్చింది. దీనితోపాటు, కేంద్ర వేతన నిర్ణయసంఘ శిఫారసుల ఫలితంగా బడ్జెట్‌లో యింకా కొంత లోటు రావచ్చు. అయితే యింత లోటును ఎలా భర్తీచేయడం? ఈ క్లిష్ట సమస్యను మీరే పరిష్కరించాల్సిఉంది. ఈ భారాన్ని వచ్చేతరంవారిపైగాని, లేక యింకా కొన్ని సంవత్సరాల అనంతరానికి గాని నెట్టవచ్చు. కాని యిది పరిశీలనలు చేసేసని. ఇవ్వాళే ప్రజాసంతృప్తికరమయిన విధానాన్ని అవలంబిస్తూ ముందు తరంవారిపై విపరీత భారాన్ని మోపేకన్నా, యీ భారాన్ని యీనాడే మనం వహించి అభివృద్ధిని సాధించడం ఉత్తమమయినది. కాబట్టి యీ విషయాలన్నింటిని సమగ్రంగా మనం పరిశీలించాలి.

ప్లానింగ్

ప్లానింగు విషయం మాట్లాడుతూ నెహ్రూగారు యిలా అన్నారు.

"ఈనాడు ప్లానింగు విషయమై చాలామంది మాట్లాడుతున్నారు. ఫలాన సూచించే ప్లానింగుకు, అంటూ ప్లానింగు స్వరూపానికి దేనికిగాని సంబంధం లేకుండా ఉంది. ఇన్నాళ్లుగా మనం ఆశించి కృషి చేస్తున్న లక్ష్యానికి, మనం నిర్మించవలసిన సాంఘిక వ్యవస్థకు, మనగమ్యస్థానాన్ని చేరుకోడానికి, మనం సాగించే కృషి వీలైనంత తక్కువ ఒడుదుడుకులతో శాంతంగా సాగడానికి, మనం అవలంబించదలచిన ప్లానింగువిధానం సంబంధించి ఉండాలి. అప్పుడే బహుముఖమయి పురోభివృద్ధిని మనం సాధించగలుగుతాం. వివిధరంగాల్లో అభివృద్ధిని సాధించి యే ఒక్కరంగంలోనైనా వెనుకబడ్డప్పటికి ఆ ఒక్కరంగమే మనకు మార్గావరోధకం కాగలదు. ఇప్పుడు భారతదేశం ఎదుర్కొంటున్న వివిధసమస్యలను పూర్తిగా పరిష్కరించే ఆశయంతో నేషనల్ ప్లానింగుకమిటీ కొంతప్రయత్నించింది. ఇంతవరకు నేషనల్ ప్లానింగ్ కమిటీ నిర్వహించగలిగినపని కొద్దిపాటిదే యయినప్పటికి, యీవిషయంలో అది మనకు చాలా ఉపకరించగలదు. ఈకమిటీ సూచించిన విధానాలపైనే, త్వరలో ప్రభుత్వం ప్లానింగ్ కార్యక్రమానికి సంబంధించిన చర్యల కుపక్రమిస్తుంది. 4 సెలలక్రితం ప్లానింగ్ సలహాసంఘాన్నొకదాన్ని ప్రభుత్వం నియమించింది. ఈ సంఘం తన నివేదికను ప్రభుత్వానికి అందిజేసింది. ఈ నివేదికను త్వరలోనె ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించనున్నది. నిర్మాణానికి సంబంధించిన అనేక స్కీములను ప్రభుత్వం ఆలోచిస్తోంది. వీటిలో చాలా పెద్ద స్కీములు కూడా ఉన్నాయి. అనేక పెద్ద ప్రతిబంధకాలను యెదుర్కోవలసి వచ్చుటచే యీ విషయంలో మనం ఎక్కువగా ముందుకు పోలేకపోయాం. పరిశ్రమలకు ప్రధానమయిన విద్యుచ్ఛక్తిని యీ దేశంలోనే తయారుచేయాలని అనుకొన్నాం. దేశీయ పారిశ్రామికాభివృద్ధికి, మనం పరాధీనులం కాకుండా ఉండేందుకుగాను, మన దేశంలోనే కీలకపరిశ్రమలను నెలకొల్పదలిచాం. పరిశ్రమలను నాశనంచేసే విధానాన్నే ప్రభుత్వం అనుసరిస్తోందని మీలో యెవరైనా స్పష్టంగాగాని, అస్పష్టంగాగాని అంటే, యింత పెద్దస్కీములను అమలులో పెట్టడానికి ప్రభుత్వం ఎందుకు సంకల్పిస్తోందో నాకు తెలియడంలేదు. భారతదేశంలో పరిశ్రమలు విస్తృతంగా అభివృద్ధిపరచాలని సంకల్పంతో గాకపోతే, యింత పెద్ద పెద్ద స్కీముల విషయయయి ప్రభుత్వం ఆలోచించడం యెందుకు? ప్రభుత్వం తరఫున నేను మాట్లాడగలిగినంతవరకు, పరిశ్రమలను ఉత్పత్తిని ప్రోత్సహిస్తూ, వీలైనన్ని విధాలా మానవశక్తిని యీ పారిశ్రామిక రంగంలో వినియోగపర్చడమే యావత్తు ప్రభుత్వ విధానమని నేను చెప్పగలను. గృహ పరిశ్రమలకు, తదితర భారీ పరిశ్రమలకనే నేమాత్రము విభేదాన్ని పాటించి మాట్లాడడంలేదు. ఉన్న మానవశక్తి సంతా పెద్ద పరిశ్రమల్లోనే వినియోగించడం సాధ్యమైనపనిగాదు. ఎన్నిలక్షలమంది కార్మికులను వీటిలో వినియోగించినా యింకా లక్షలాది కార్మిక ప్రజానీకం మిగిలిపోతూనే ఉంటుంది. వీరిని గృహ పరిశ్రమలకు వినియోగించవచ్చు. అందుచేత భారీ పరిశ్రమలకు, గృహ పరిశ్రమలకు ఎట్టి సంఘర్షణ ఉండదు. దేశంలో లభించే మానవశక్తి దేశీయప్రయోజనానికి వినియోగించాలని మహాత్ముని ప్రవచనం. ఈ ప్రవచనాన్నే సిద్ధాంతంగా స్వీకరించి వ్యవహరిస్తాం.

కాబట్టి దీని కంతటికి జాగ్రత్తగా నిర్మింపబడిన ప్లానింగు విధానం అవసరం. పోతే అత్యంత ప్రధానమైన ఆర్థిక సమస్యల పరిష్కారం విషయంలో రాష్ట్రీయ సరిహద్దులకు అంత ప్రాధాన్యత యివ్వనవసరంలేదు. దామోదర్‌లోయ పథకం ఉన్నదంటే, అది బెంగాల్ బీహారు రాష్ట్రాల రెండిటికి సంబంధించిన పథకం. గంగానది కమీషను ఉన్నదంటే అది మూడు రాష్ట్రాలకు సంబంధించి ఉంటుంది. యావద్భారతదేశానికి సంబంధించి నిర్మాణ పథకాన్ని తయారుచేయాలంటే ముందుగా పారిశ్రామిక రంగంలో వెనుకబడిఉన్న ప్రాంతాలను అభివృద్ధిపరచాలి. అప్పుడే సరిసమానమైన ఆర్థికవ్యవస్థ భారతదేశంలో అన్ని ప్రాంతాలలోను నెలకొనగలదు. అంతేగాని ఒక ప్రాంతం పారిశ్రామికంగా పైకిరావాలి. మరొకటి వ్యవసాయికంగా అభివృద్ధి సంతరించి అనవసరముచితంగాను. దేశరక్షణ విధానదృష్టితో చూచినా, భారతదేశంలో సార్వత్రిక పారిశ్రామికాభివృద్ధి అవసరమని తెలుస్తుంది. కాని యింకో విషయంగూడా గమనించాలి. ఏ రాష్ట్రమయినా యిందుకు సమ్మతించకపోతే, ఆ రాష్ట్రంయొక్క అభీష్టానికి వ్యతిరేకంగా ప్లానింగు విధానాన్ని అమలుపర్చడం అసాధ్యం. తనకు సంబంధించిన పథకాన్ని ఆచరణలోపెట్టి నిర్వహించడానికి ఆ రాష్ట్రం అంగీకరించాలి. కాని ప్లానింగు విధానమంతా రాష్ట్రాలకు సంబంధించి రాష్ట్రీయంగానే ఉంటే, అది ప్రయోజన శూన్యంగానే ఉంటుంది."

బ్రిటిష్ ప్రధాని ప్రకటన

భారతదేశంనుంచి బ్రిటిషువారినిష్క్రమణమునుగురించి యిటీవల ప్రధాని ఆట్లీచేసిన ప్రకటనను ఉదహరించి మాట్లాడుతూ నెహ్రూ యిలా అన్నారు.

"బ్రిటిషు ప్రధాని ప్రకటన, లేక ఆ ప్రకటనచేయడానికి అనివార్యమైన పరిస్థితులు, యింతవరకు సంకుచిత మార్గంలో ప్రధానవిషయాలను విస్మరించి, స్వల్పవిషయాలపై దృష్టిని నడిపినవారిని మేల్కొలిపింది. ఈ ప్రకటనవెనుక, మహోజ్వలమైన భారతదేశపరిస్థితి—రాజకీయమనండి లేక ఆర్థికమనండి యేదైనా సరే—దీనికి ప్రాతిపదికగా ఉన్నదనే విషయం స్పష్టం. దీనిని విస్మరించడానికి వీలులేదు; నివారింపసాధ్యపడదు. ఎటువంటి ప్రతిబంధకాలు కల్పించబడ్డప్పటికి, భారతదేశం అనివార్యంగా తన పురోగమనాన్ని సాగిస్తునే ఉంది. ఈ పురోగమనాన్ని ఎవరూ అడ్డుకోలేరు. ప్రధాని చేసిన ప్రకటనలో రాజకీయంగా యీ పరిస్థితిని బ్రిటిషు ప్రభుత్వం గుర్తించింది. అలా గుర్తించగలగడంలో బ్రిటిషు ప్రభుత్వ విజ్ఞతను, సాహసాన్ని మనం ప్రశంశించాలి. కాని ఒక్క విషయం స్పష్టం. భౌగోళికంగాను, ఆర్థికంగా భారతదేశం ప్రముఖస్థానం ఆక్రమించగలిగి ఉండడంచే, యావదాశియా ఖండానికి భారతదేశం కేంద్రం కాకలదు. పాశ్చాత్య, దక్షిణ, ఆగ్నేయ ఆశియా భవిష్యద్వ్యవస్థలలోను, కార్యక్రమంలోను, భారతదేశం ఒక యిరుసుమాదిరిగా ఉండగలదు.

ఉత్పత్తి అభివృద్ధి

అత్యవసరమైనది, అత్యంత ప్రధానమైనది ఉత్పత్తి అభివృద్ధిసమస్య. ప్రతి విషయమూ మన ఉత్పత్తి అభివృద్ధిమీదనే ఆధారపడిఉన్నట్లు కన్పిస్తోంది. శాస్త్రీయ పరిశోధనకు, సాంకేతికసంస్థల స్థాపనకు, హైడ్రోఎలెక్ట్రిక్ వర్క్సు, ఇరిగేషన్, రిజర్వాయర్లు ఆనకట్టలు వీటికి సంబంధించి ఎన్నో స్కీములు మనం తయారుచేశాం. భారతసౌభాగ్యాన్ని పెంపొందించడం, ఉత్పత్తిని అభివృద్ధిచేయడం, యివే యీ స్కీముల అంతిమ లక్ష్యాలు. పోతే ఉత్పత్తి సంపత్పంపిణీవిషయంకూడా ప్రధానమైనదే. సరియైన సంపత్పంపిణీవిధానంతో పోటీ సాంఘికంగా న్యాయం జరగడం కష్టం. పరస్పర సంఘర్షణలకు అవకాశమేర్పడుతుంది. కాని యీ సంపత్పంపిణి విషయం తరువాత ఆలోచించవచ్చు. ప్రస్తుతానికి ప్రధానమైనది ఉత్పత్తి.

శ్రామిక సమస్య

ఎక్కువకూలిని, ఉన్నత జీవనప్రమాణాన్ని యీరోజున పారిశ్రామికులు అడుగుతున్నారు. ఇది న్యాయమైన కోర్కెలే. ఈ కోర్కెలు సమ్మెలకు గూడ దారితీశాయి. ఈసమ్మెలఫలితంగా ఉత్పత్తికి, చాలా దెబ్బతగిలింది. దానితో అధిక వేతనాన్నిచ్చే శక్తిగూడామనకు తీసిపోయింది.

కాబట్టి మనమంతా యీ కార్మికసమస్యను పరిశీలించాలి. ఈ విషయం వ్యక్తియొక్క లాబాలు, డివిడెండ్లు, లేక కూలి వీటినే ప్రధానంగా గణించకూడదు. యిలా ప్రత్యేకంగా వ్యక్తుల లాభనష్టాలను దృష్టిలో పెట్టుకొని యీ సమస్యా పరిశీలకకు ప్రారంభిస్తే తన్మూలంగా అందరికి హానికలగవచ్చు అందుచేత శ్రామిక ప్రతినిధులు, పారిశ్రమల యజమానులు, ప్రభుత్వం, యిందుకు సంబంధించిన తదితరులు, పరస్పరం కలుసుకొని సమాలోచించి, ఎవరికి హానికలగని విధంగా యీ సమస్యను పరిష్కరించడం సాధ్యమవుతుందని నేను ఆశిస్తున్నాను.

ఈ దేశంలో మనమొక్కళ్లమేగాదు. ప్రపంచంలో అన్నిదేశాల ప్రజలు ప్రస్తుతం ఒక గొప్ప పరిణామదశలో ఉన్నారు కాబట్టి యీ పరిస్థితుల్లో స్థబ్దమైన మార్గాలను మనం అవలంబించలేము. అంతేగాదు కేవలం ఆదర్శదృష్టితో ఆదర్శ మార్గాలను అవలంభించడం గూడా సాధ్యపడని విషయం. ఆ ఆదర్శతత్వాన్ని ఆచరణ సాధ్యమైన విధానంతో జోడించి, తప్పొప్పుల పంథాతో అంతిమ లక్ష్యాన్ని చేరుకోవాలి. 40 కోట్ల భారత ప్రజాబాహుళ్యంయొక్క సౌభాగ్యమే మన అంతిమ లక్ష్యం (హర్షధ్వనులు) ఏ వర్గంగాని యే సంఘంగాని నష్టపడాలని ఎవరూ వాంఛించడంలేదు. ఒకవర్గ ఆశయాలకు విస్తృత ప్రజాబాహుళ్యంయొక్క ఆశయాలకు సంఘర్షణ సంభవిస్తే, విస్తృత ప్రజాబాహుళ్య ఆశయాలకు తుదకు శుభకరమే తీరుతాయి.

మనదేశానికి చాలా ముఖ్యమైన అనేక విషయాలను నిర్వహించాల్సిన సమస్యయే యిప్పుడు మన మెదుర్కొంటోంది. అయితే ఏది తక్షణంచేయాలన్నదే ప్రధానమైన ప్రశ్న. మనం అనేక దీర్ఘకాలిక ప్రణాళికలను తయారుచేశాం. భయంకరమైనమహాయుద్ధమానికి మనప్రజలు గురికావాల్సివచ్చిన సమయంలో యీదీర్ఘకాలిక ప్రణాళికలను అమలుపర్చే విషయం మనమెలా ఆలోచించగలం. ముందుగా యీ యుద్ధోపద్రవస్థితిని తొలగించాలి. పంచవర్ష వ్యవసాయిక ప్రణాళికను గురించి మనం మాట్లాడుతున్నాం. ఇప్పటి నుంచే యింకను లగినదనికి మనం ఉపక్రమించకపోతే యీ ఐదేళ్లలోగా కొన్ని లక్షలమందిని మృత్యుదేవత బలిగొనవచ్చు.

అందుచేత ఆహారసమస్యాలను మనం దేనుమతి చేసుకోవాలి.

"కాబట్టి ప్రస్తుత పరిస్థితులను సరిక్రమములు, నాణ్యతలను పీడిత ప్రజలజీవితాన్ని దృష్టిలో పెట్టుకొని, విశాల దృక్పథంతో ప్రభుత్వంతోసమాలోచించండి. సంయుక్త ప్రజాబలిష్ఠతతోగూడిన యీ సమస్యలోపల ఫలితంగా దేశప్రయోజకరమైన విధానం మనకు లభించవచ్చు."

మద్రాసు అసెంబ్లీ బడ్జెట్‌పై రెండవరోజు చర్చ

చెన్నపురి, మార్చి 4: నేడు మద్రాసు అసెంబ్లీలో బడ్జెటుపై చర్చ ప్రారంభమైనపుడు కె. వరదాచారిగారు సహకార సంఘమును బహుళప్రయోజనముల వివరించి వర్తకులపేరాసను ఖండించిరి. లంచగొండితనమునునిర్మూలించవలె ననిచెప్పిరి.

పి. సత్యేశన్‌గారు: వర్తకుల ఖండించవలదని విన్నవించిరి. వర్తకగణము ఒక్కటే దుష్టభూయిష్టమనియు, మిగతాదంతయూ శుంచిదనిఅనుట యుక్తముగాదనిరి. సహకారసంఘములు ఈ రాష్ట్రమునప్రయోజనమైనవని రిజిస్ట్రారు వ్రాసినపుడు ఎందు కీఉద్యమమును వ్యాప్తి చెయ్యవలెనని అడుగగా డా॥ సుబ్రమణ్యంగారు 1939 సం॥ నివేదిక అనంతరము సహకారఉద్యమము ఎంతో వ్యాప్తి చెందినదనియు, గౌరవసభ్యుని విమర్శ సందర్భయుతముగాదనియు చెప్పిరి. ఉత్పత్తి వినియోగదారుల సంఘములు నశించగల వనియు, ఈ సంఘములలో వర్తకులు చేరి సరిగ్గా పనిచెయ్యకుండా చెయ్యగల తెలివిగలవారనియు తెలిపిరి. కాంగ్రెసుపక్షములో అనేక విభేదము లున్నవని ఎత్తిపొడిచిరి.

అధికారులు లంచములు తీసుకొని కొందరికే సహాయము చెయ్యగలరని అనగా బౌనుగారు మీ కెట్లు తెలియునని అడిగిరి. అది లోకానుభవమని సత్యేశన్‌గారు చెప్పిరి. ఉన్నడబ్బునంతనూ పాతస్కీములకై వెచ్చింపవలదనిరి. ఈ బడ్జటులో వింతగాని, కొత్తకాని లేదనిరి.

ఖద్దరు విధానము మంచిదే గావచ్చుకాని ఏ వర్తకుడయినను దీనిని ఒక పెద్ద జూదమని చెప్పగలడని వక్కాణించిరి. ఈ సభలోని సభ్యులు బయట వేషమునకు ఖద్దరు ధరించెదరుగాని వీరి సతీసుతులు ఖద్దరు ధరించుచున్నారా అని ప్రశ్నించేనిరి.

అమ్మకములపన్నులో చాలా సందర్భముల వర్తకుల కన్యాయము జరుగుచున్నదనిరి. ప్రభుత్వమువారు పరిశ్రమల నడుపుట అన్నతమకు విశ్వాసము లేదనిరి. అధికారములో ఉన్న పక్షము ధనమును చేసుకొననిరి. ప్రభుత్వ వాణిజ్య శేఖరత్వమును, తాము నమ్ముటలేదనియు, ఇండస్ట్రియల్ కార్పొరేషను పెట్టిన సరిగా పనిచెయ్యలేదనియు తెలిపిరి. అది పార్టీ రాజకీయములకు ఆట్ల వాలము కాగలదని హెచ్చరించిరి.

హోసన్‌కోయగారు అధికారములో ఉన్న పక్షమువారు లీనవారిని కమ్యూనిస్టులను సహకారసంఘముల నుంచి బహిష్కరించుచున్నారని చెప్పిరి. ఉత్పత్తిదారులకుగాని వినియోగదారులకుగాని ఈ సంఘములు సహాయము చెయ్యజాలవనిరి.

శ్రీ బి. మల్లికార్జునరావుగారు బడ్జెటు గూర్చి ప్రసంగిస్తూ జన సామాన్యంయొక్క అభ్యుదయమును పెంపొందించే ఉద్దేశ్యంతో యీ బడ్జెటులో కుటీర పరిశ్రమలను కద్దరును అభివృద్ధిపరచు స్కీము తదితర ప్రజోపయోగకరమైన స్కీములు తలపెట్టబడి యున్నవనియు కాంగ్రెస్ నియమావళి ననుసరించి నిర్వహించవలసిన పనులను ప్రభుత్వం తలపెట్టుచున్నందుకు మనము మన కాంగ్రెస్ ప్రభుత్వమును ప్రశంసించవలెనని చెప్పిరి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పన్నురేసను పద్ధతి ఆయా ప్రాంతాల అవసరములబట్టి కొంత సవరించడం మంచిదని వారు చెప్పిరి.

కార్మికుల సమస్యలు ఊరక అడ్జూడికేటర్లను నియమించి నిర్ణయాలు చేయడంలో పరిష్కారం కాజాలవు. కాని కార్మికుల కొరతలను కష్టాలను సరిగా తెలుసుకొని వాటిని తీర్చుటానికే ప్రయత్నిస్తేనే ఆపమస్యలు తీరగలవని శ్రీమల్లి కార్జునరావు అనిరి. విశాఖపట్నంజిల్లాలో యిర్రిగేషను సౌకర్యాలు కలుగజేయటానికి యీ మారుబడ్జెటులో కూడా ఏర్పాట్లులేక పోయినందుకువారు విచారం తెలిపిరి.

ఏజెన్సీలో తగినన్ని పాఠశాలలు లేవనియు, అచ్చటివారికి విద్యాసౌకర్యాలు కలుగజేయాలని కూడా వారు చెప్పిరి. ఉత్పత్తినినియంత్రణసంఘాలపద్ధతి మంచిదని బలపరచిరి. అంతట సభవాయిదా పడినది.

పాకిస్తాన్ ప్రతిఘటన

(1 వ పేజి తరువాయి)

ముగా ఏర్పాటు చేయడానికి మనము ఒక నూరు సంవత్సరాలపాటు భర్మయుద్ధము చేయవలసి ఉందని గియానీ కర్తార్‌సింగు ఉపన్యసించినాడు.

కాంగ్రెస్‌పక్ష సమావేశం

లాలాఖీమ్‌సేన్ సచార్‌గారి అధ్యక్షతను ఎసెంబ్లీ కాంగ్రెసుపార్టీ సభ్యులు సమావేశమై ఐక్యభారతదేశమందు తమకుగల విశ్వాసాన్ని తెలిపి, రాష్ట్రములో మత, కుల, వర్గముల నాధారముగ ఏర్పడు యెట్టి ప్రభుత్వము నైనను ప్రతిఘటించుటకు తీర్మానించిరి.

అకస్మాత్తుగ ప్రధాని ఖిజర్ హయత్ ఖాన్‌గారు రాజీనామా ఇవ్వడంవల్ల చాలా విషమపరిస్థితి ఏర్పడిందని సభ్యులు అభిప్రాయపడినారు.

స్థిరమైన మంత్రివర్గం

ముస్లింలీగ్ నాయకుడు ఇఫ్తీకర్ హుస్సేన్ ఖాన్‌గారు ఇతర పక్షములతో సంకీర్ణప్రభుత్వమును ఏర్పాటుచేయవలసిన అవసరం ఉండదని, స్వపక్షబలంపై ఆధారపడే స్థిరమైన మంత్రివర్గాన్ని యేర్పాటు చేయగలనని భావిస్తున్నారు. యూనియనిస్టు పార్టీ సభ్యులు యూనస్మందీ రమతో చేయుతారని వారు ఆశిస్తున్నారు. గవర్నరును చూచి రాగానే వీరు తమ పక్షసభ్యులతో మంత్రివర్గం ఏ విధానాలపై ఏర్పడాలనే విషయాన్ని చర్చించారు. కేంద్ర ప్రభుత్వసభ్యుడు ఖజ్జు ఖరలీఖాన్ గారు ఈ నోట్లలో సాల్గొన్నారు.

మంత్రివర్గ రాజీనామా

ప్రభుత్వ ప్రకటన

లాహోరు, మార్చి 3: పంజాబు ప్రభుత్వమువారు ఈవిధముగా ప్రకటనము చేసినారు. "సర్ ఖిజర్ హయత్ ఖాన్ తివానా మార్చి 2 వ తేదీ రాత్రి పదిగంటలపాటు గవర్నరుదగ్గిరకు తన మంత్రివర్గముతో రాజీనామా ఇచ్చినాడు. కొత్త మంత్రివర్గము ఏర్పడేంతవరకున్నూ గవర్నరు యీ మంత్రివర్గమువారినే పనిచేయమని కోరినాడు. కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడానికి మామ్‌దోత్ సదాబ్ ఖాన్, ఇఫ్తికర్ ఉద్దీన్‌కు గవర్నరు ఈరోజు వుదయము వర్తమానము చేసినాడు. ఇప్పటి పరిస్థితులలో పంజాబు బడ్జెట్సుకోసము ఈ రోజు సమావేశము కావలసిన శాసనసభ వాయిదావేయడము ఉత్తమమని గవర్నరు నిశ్చయించినాడు."

ఈ సందర్భములో మాలిక్ ఖిజర్ హయత్ ఖాన్ తివానా ఈవిధముగా ప్రకటనము చేసినాడు. "నేను పత్రికలలో ప్రకటించినదానికన్నా విభిన్నముఅయిన ప్రకటనలన్నూ అభ్యూహాలున్నూ పత్రికలలో కనుపించినవి. ముస్లిం లీగు మంత్రివర్గము రావలెనని గవర్నరు కాంక్షించినట్లుగా నేను ఎవరితోనూ చెప్పలేదు. ఇది కేవలము అబద్ధము. ఏవిధమయినప్పటికిన్నీ అన్ని పార్టీలవారున్నూ ముస్



మద్రాసు ప్రెసిడెన్సీ, పరిసర సంస్థానములకు యేజంట్లు :
మెసర్సు ప్యారీ అండు కో., లిమిటెడ్., మద్రాసు.

అఖిలభారత ఖాదీ, స్వదేశీ ప్రదర్శనము

(నేషనల్ హైస్కూల్ ప్రాత విద్యార్థినంఘ యాజమాన్యమున
నేషనల్ హైస్కూల్ ఆవరణలో
(బసవన్‌గుడి, బెంగుళూరు సిటీ)
1947 ఏప్రిలు 18-వ తేదీ ముదలు, 1947 మే 8-వ తేదీవరకు
(రెండు తేదులు కలుపుకొని)

ప్రదర్శనము లో | ప్రదర్శనలు-గ్రామ పరిశ్రమలు, లలితకళలు, వినోద కాలక్షేపములు, సంగీతము, నాటకము, నృత్యము మున్నగునవి.

స్వదేశీ యుత్పత్తిదారులు వారి సరుకులను ప్రదర్శించుటకు, అపూర్వావకాశము.

మీ దుకాణాలు వెంటనే బుక్‌చేసికొనుడు.

ప్రాస్పెక్టస్, వివరాలకు : కన్వీనరు,
ఆల్ ఇండియా ఖాదీ అండ్ స్వదేశీ ఎగ్జిబిషన్, బసవన్‌గుడి, పో. బెంగుళూరు.

IODISAL అయోడిసాల్
(రక్తశుద్ధి ఔషధం)

రక్తశుద్ధిచేస్తుంది. విశేషసాధనగా పనిచేసి, పరాలను సక్రమపద్ధతిలో వుంచుతుంది. గనేరియా, కీళ్లవాతం, తుంటినొప్పి, తామర, కురుపులు, చిడుము మున్నగువాటిమూలంగా కలుగు దుష్టవ్యాధులను నివారిస్తుంది.

నెల సీసా ఒకటికి రు. 2/-

ఎల్లచోట్ల లభిస్తుంది

ఉత్పత్తిదారులు
THE SOUTH INDIAN MFG., CO., MADURA
ఏజంట్లు : రాజా డ్రగ్ స్టోర్సు, వైనియప్పనాయక్ వీధి, మద్రాసు. 3.
సీతారామ జనరల్ స్టోర్సు, బెజవాడ.
గిరికా మెడికల్ స్టోర్సు, బెంగుళూరు సిటీ.

రోజులు మారినవి!
కాని
నేషనల్ యిండియన్ లైఫ్ యిన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

NATIONAL INDIAN LIFE INSURANCE CO.

1903 సం॥లో అనగా 40 యేండ్లక్రింద కంపెని స్థాపించినది మొదలు వేలకు వేలమంది పాలిసీహోల్డర్లకు సేవచేయుచున్న వారి ఉద్దేశ్యము మాత్రము మారలేదు. సేవ, భద్రత, నమ్మకము యివేవరకు, యికముందు, యెల్లప్పుడు వారి ముఖ్యసూత్రముగా నున్నవి.

స్థాపించినది :
కీ॥ శే॥ సర్ రాజేంద్రనాథ్ ముఖర్జీ, కే. సి. ఐ. ఇ., కే. సి. వి. ఓ,
34½ దశాబ్దముల పైగానుండి కంపెనీ నిరంతరాభివృద్ధి గాంచియున్నది.

1945

క్రొత్త వ్యాపారము	...	రు 2,20,00,000
లైఫ్ ఫండ్	... ...	రు 1,00,00,000
అమలులోవున్న మొత్తం వ్యాపారం		రు 7,00,00,000
చెల్లించిన క్లెయిముల మొత్తము	...	రు 1,00,00,000

భీమాకు గాని ప్రాతినిధ్యమునకు గాని దయచు అడ్రెసుకు వ్రాయుము :
మేనేజరు,
9, లాల్ బజార్ మర్కంటైల్ బిల్డింగ్సు, కలకత్తా.
లేదా దిగువ బ్రాంచి మేనేజర్లకు :
మద్రాసు ఆఫీసు: 334, తంబుచెట్టివీధి, మద్రాసు.
హైదరాబాద్ ఆఫీసు: 1101, సుల్తాన్‌బజార్, హైదరాబాద్ (డక్కన్.)
బెజవాడ ఆఫీసు: బిసెంట్‌రోడ్, బెజవాడ.
ట్యూటికోరన్ ఆఫీసు: 233, గ్రేట్ కాటన్‌రోడు, ట్యూటికోరన్.
ఇండియా అంతటను బ్రాంచి ఆఫీసులు కలవు.

మదరాసు బడ్జెటు

అసెంబ్లీలో చర్చ

మద్రాసు, మార్చి 4 :

సోమవారం మధ్యాహ్నం అసెంబ్లీలో సితాపురం యువరాజాగారు తమ ప్రథమోపన్యాసము నొసగుచు, ప్రధాని ప్రజలవద్ద వీలయినంత తక్కువ తీసుకొని ఎక్కువ సౌకర్యము లిచ్చు బడ్జెటు తయారుచేసినందుకు అభినందించిరి. వీరు మాట్లాడుచుండగ మంత్రు లెవ్వరు సభలో లేరని మజీదుగారు ఆక్షేపణ సూచించగ, గౌ॥ బి. వెంకటరత్నంగారొక్కరున్నారు, ఒక్కరున్నా తక్కినవా రందరికి చర్చించాలు తెలియజేయగలరని చెప్పిరి. ఇంతలో ప్రధానియు, మరి యిద్దరు మంత్రులు వచ్చిరి.

యువరాజాగారు ఉపన్యాసం కొనసాగించుచు, జమీందారీలు ఎత్తివేయుచున్నారు గనుక యీలోగా వ్యవసాయాదాయపు పన్ను విధించడం అనవసరమనిరి. పరిశ్రమలలో ముఖ్యమయినవి ప్రభుత్వం వశంచేసుకున్నా అన్ని తీసుకోడం శ్రేయస్కరమనిరి. నిర్మాణకార్యక్రమానికి వెచ్చించు ద్రవ్యం వినియోగించే ఉద్యోగులను మంచి గుణవంతులను చూచి నియమించాలనిరి. సెకండరీ విద్య నిర్బంధంగా నేర్పాలనిరి. గుర్రపు పందెములు వెంటనే యెత్తివేయక, బొంబాయిలోవలె రేసు క్లబ్బుతో ఏర్పాటుచేసుకొని 5 లేక 6 సం॥లు ఉంచాలనిరి.

నాగప్పగారు బడ్జెటును ప్రశంసించుచు కాలవైశేషను స్కీము ను విమర్శిస్తు, యితర వ్యాపారంలో డబ్బు చేయడం తెలుసు కనుక టపున్నగారు భూమిస్తే హరిజనులు పుచ్చుకోరనుకుంటున్నారు కాని, అట్లా ఎవ్వరు చేయరనికి. హరిజనులే కాదు భూమిలేని పేదవారందరు పుచ్చుకుంటారు. వలసవిధానం అనుసరింపదగినదే అనికి. హరిజనులకు ఎక్కువ సదుపాయం చేయుటకు ఎంత ఖర్చుచేసినా తప్పులేదనియు, పరిశ్రమలను ప్రభుత్వంవారు వశం చేసుకొని నిర్వహించుట యుక్తమనియు చెప్పిరి. ముఖ్యంగా బస్సు సర్వీసులు తీసుకొని, ప్రయాణీకుల యిబ్బందులు తొలగించాలనిరి. ఆహారసమస్యను నేర్పుగ పరిష్కరించినందుకు మంత్రివర్గాన్ని అభినందించిరి.

హైద్రాసుగారు బడ్జెటును విమర్శించిన పిమ్మట, గోవిందమీనన్‌గారు ప్రశంసించుచు ప్రాథమిక విద్య పూర్తిగ ప్రభుత్వంవారే నిర్వహించాలనిరి.

సలాంగారి విమర్శ

ఎం. ఎ. సలాం (సుంటూరు) గారు బడ్జెటును తీవ్రంగా ఎదిరిస్తూ గత ఏడాది పరిపాలనను రెండుమాటల్లో చెప్పాలంటే 'ఉద్యోగాలు' లంచాలతోనూ నిండియున్నదని ఉద్ఘాటించారు. హరిజనోద్ధరణకంటూ ప్రాక్టీసులేని లాయరుకు 600 లపై నియమించారు. వేరే ఉద్యోగంలోనూ 150 లకు మించి సంపాయించలేని మరొకమనిషిని పరిశ్రమల డెప్యూటీడైరక్టరనిరూ 750 లపై వేశారు. ఇట్లా డబ్బు ఆంతా వృథా చేస్తున్నారు. ధర్మాదాయాల కమిషనరుఉద్యోగం ఆరునెలలుగా ఖాళీపడిఉంటే మంత్రులలో విభేదాలు వచ్చి ఆఉద్యోగాన్ని భర్తీచెయ్యకుండా ఉంచేశారు. ఇక వేరుశెనగ, నూనెల పరిశ్రమ అభివృద్ధికు అంతూపంతూలేదు. గ్రామసుపరిపాలనకు సంబంధించి మంత్రులవారికా ప్రభుత్వచట్రమంతా లంచాలుపట్టేవాళ్లతో నుండి తేలుతోంది. మంత్రులుగూడా దీనికి అతీతులుగా లేరని ప్రజలు అంటున్నారు.

ప్రధాని : గౌరవసభ్యుడు ఆపకుండా అందకుండా పోకపపాంపకుండా ఆవేశంలో మాట్లాడకుండా స్పష్టంగా ఫలానవారు ఫలానవిధంగా తీసుకున్నారు అని ఋజువు చెయ్యాలిసిఉంటుంది.

స్పీకరు : గౌరవసభ్యుడు ఊరకే ఉపన్యాసం ఇచ్చేస్తేగాదు. వాటికి నిదర్శనాలు చూపించాల్సి ఉంటుంది.

సలాంగారు : ఒక విచారణసంఘాన్ని నియమిస్తే నేనువచ్చి నిర్భయంగా సాక్ష్యం ఇస్తాను. నేనన్నాక్కబట్టా ఇది కోరుతున్నాను. ఈ సభలో సభ్యులుగా ఉన్నవాళ్ళు ఎందరుపక్షపాతులు పుచ్చుకున్నారో చెప్పమంటే ఇంతవరకూ చెప్పారు కారు.

ప్రధాని : గౌరవసభ్యునికి అన్ని నిదర్శనాలు దొరికిఉంటే ఇతఃపూర్వమే వచ్చి నాకు చెప్పిఉంటేనే నెంతో సంతోషించేవాణ్ణి. అప్పుడా విచారణకూడా జరిగి ఉండేది. ఇప్పుడువచ్చి ఇట్లా ఆకాశపంచాంగం చెప్పడంలో అర్థంలేదు.

సలాంగారు : ఇక ఉత్పత్తి వినియోగదార్ల సహకార సంఘాలు అంటూ చెప్పి వత్తక వృద్ధులను మోసంటూ నరికేశారు. మంత్రివర్గానికి అప్రతిష్ఠ తెచ్చిన ఒక ఉద్యోగిని తెచ్చి పెత్తిన ఎక్కించుకున్నారు. దీన్ని సహకార ఉద్యమం అని ఎందుకు అనాలో కర్మకు ఉద్యమమా, ప్రకాశం ఉద్యమమా మరేదో అధ్వాన్నఉద్యమమా అని ఎందుకు అనరాదు ?

ప్రధాని : గౌరవసభ్యుని విమర్శకు నిగ్రహం అనేది ఉండాలి. ప్రభుత్వ ఉద్యోగులు తమ విధ్యుక్తాన్ని నిర్వహించాలి. మంత్రిగూడా ప్రత్యక్షంగా జోక్యం చేసుకున్నంతమాత్రాన వచ్చిన ప్రమాదం లేదు. ఎవరికీ ఆస్తిని ప్రభుత్వం బలవంతంగా తీసుకు వచ్చి విధిలో పారెయ్యడం లేదు. ప్రజల వినియోగం కోసమే ఉపయోగిస్తోంది. మూడు మాసాల్లో రూ 1,30,00,000 షేర్ కాపిటల్‌ను కర్మాగారు సాధించగలిగామంటే చాలా గొప్ప విషయం. మలబారులో గూడా ఇదేవిధంగా కొంత అల్లరి మొదట బయలుదేరింది. గాని తరువాత సమసిపోయింది. విమర్శ సక్రమమయిందిగా ఉండాలిగాని గుడ్డివిమర్శ ప్రయోజనం లేదు.

సలాంగారు : ఈ సహకార సంఘాలలో 100 కి 90 మంది బ్రాహ్మలకే ఉద్యోగాలిచ్చారు. పిల్లకుఎల్లాంటిఅర్హతా యోగ్యతాలేదు.

ప్రధాని : పరిపాలనను గూర్చి ఉద్యోగులను గూర్చి పట్టపగ్గాలు లేకుండా ఎవరైనా ఒక సభ్యుడు మాట్లాడుతూంటే స్పీకరు నుంచలించాలి. అస్పష్టమైన ఆరోపణలు చేస్తూంటే మీరు ఊరుకోరాదు. ప్రభుత్వపక్షమును మీరు రావాలి.

స్పీకరు :— గౌరవ సభ్యుడు పట్టికబుర్లు చెప్పడంలేదు. 100 కి 90 మంది బ్రాహ్మలను వేశాడని అంటున్నాడు. ఒక్కకులానికే గాకుండా అన్నికులాలకు ఇవ్వాలని అంటున్నాడు. అతను ఋజువు చేస్తాడు. గౌరవసభ్యుడు మాట్లాడవచ్చు.

ప్రధాని :— 'బ్రాహ్మణ్ణి ఫలాన ఉద్యోగానికి వెయ్యరాదు' అన్న నిషేధం ఎనంతవరకూ బ్రాహ్మణ్ణి వెయ్యటానికి ఆక్షేపణలేదు.. బ్రాహ్మణ్ణి వేశాము? వేస్తే అపరాధమా?

స్పీకరు :— నే నిందులో పక్షపాతం చూపుతున్నానని అనుకోరాదు. గౌరవ సభ్యుడు నిదర్శనాలతో ఆరోపణలు చెయ్యవచ్చు. ప్రభుత్వంవారు వాటిని ఖండించ వచ్చు.

ప్రధాని: గౌరవసభ్యుడు అయుక్తమయినమాటలు చెబుతున్నాడు.

ఇస్మయిల్‌గారు: కమ్యూనల్ జి. ఒ. ను వీరికెందుకు వర్తింపచెయ్యలేదు?

ప్రధాని: తాత్కాలిక ఉద్యోగాలకు దానితో నిమిత్తంలేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు: ఇవి ప్రభుత్వోద్యోగాలు కావు. ప్రభుత్వం వారి డబ్బు ఇందులో ఏమీ పోలేదు. ఆ. జి. ఒ. వీరికి వర్తించనవసరంలేదు.

శ్రీ ప్రకాశంగారు: ఈ ఉద్యోగులను స్పెషల్ ఆఫీసరు వేశాడు.

సలాంగారు: 10 మంది ప్రెసిడెంట్లు కార్యదర్శుల నియామకం విషయంలో నాకు ఆక్షేపణ తెలిపారు.

ప్రధాని: అవేవో వ్రాతపూర్వకంగా వ్రాసి ఇవ్వండి. తప్పులుంటే సవరణ చేయిస్తాము. సహకారసంఘాల నిబంధనలు తెలియక స్పెషల్ ఆఫీసరు అధికారాలను విమర్శిస్తున్నారు.

సలాం :— ఇక ఆహారసంఘాల తంపులకు అంతేలేదు. రెండువేల కంట్లైయింట్లు వచ్చినయ్.

శ్రీ విశ్వనాథంగారు :— 29 వేల సంఘాలు ఉంటే 2 వేల కంట్లైయింట్లు నిజమనుకున్నా, ఒకలెక్క కాదు.

ప్రధాని :— ఆయన మాట్లాడింది వింటాం. అవసరమయిన ఉద్రేకానికి తావు ఇవ్వరాదు.

సలాంగారు :— ఇక విద్యాశాఖామంత్రికి 'విద్య' అనురెండు అక్షరాల అర్థమే తెలియదు. ప్రాంతీయభాష, అంటూపెట్టి ముస్లింలకు నానాఇబ్బందులు కల్పించాడు. అవసరార్థం వేషాలుమార్చి రాజీనామా నిచ్చాడు. ఈ విద్యామంత్రి-కాదు-మాజీ విద్యామంత్రి-ముందుగూడ మంత్రి అవుతాడో ఏమో తెలియదు. ఇతని విధానం వినాశకరంగా ఉంది. వైద్యకళాశాలకంటూ ఉన్నకాలేయినిలయమ్కూలును గుంటూరులో ఎగరగొట్టాడు.

ఇక ప్రచారశాఖ. 5 వేలు స్వతంత్ర పత్రికలుకొనవలం, రోజుకోకొన్ని ఉద్యోగాలు వెయ్యడం తప్పతిరిగినలేదు. లంచగొండితనాన్ని పట్టడానికి పోలీసులను వేశాడు. పోలీసు అన్నశబ్దమే లంచానికి అర్థం. ఇదిపరిగ్గా పనిచెయ్యాలంటే అధికారులను నియమించాలి. ముస్లింలను గూడా తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలి, అన్నాను.

శ్రీ యం. గోవిందస్వామిగారు సూటాడుతూ రాష్ట్రంలో ఆహారక్లిష్టతను నివారించటానికి ప్రభుత్వం అతి ప్రశంసనీయమయిన చర్యలు గైకొని ప్రజలను కాపాడినదని చెప్పిరి.

శ్రీ డి. వి. రామస్వామిగారు ప్రధాని "ప్రశస్తమయిన బడ్జెటును నివేదించినందుకు వారిని అభినందించిరి. ఈ బడ్జెటు గ్రామస్థుల ఆర్థికాభ్యుదయానికి అనుకూలమయినదనియు నిరుపేదలపట్ల వలసీమలను ఫలప్రదముగా కొనసాగించుటకు యీ బడ్జెటునందు కూడా మళ్లీ కావలసిన ధనము ఇటాయించుటకు యున్నదనియు చెప్పిరి.

శ్రీ కే. మదనాచారిగారు ప్రసంగిస్తూ ప్రతిపక్షులలో కొందరి ఉపన్యాసాల స్థాయికి ఆక్షేపిస్తూ బాధ్యతారహితముగాను కడు హీనముగాను ప్రసంగించడం సమంజసముగా లేదనిరి.

ప్రతిపక్ష నాయకుడు ఇస్మేలుగారు అందుకు ఆక్షేపణ తెలుపుతూ ముస్లింసభ్యుల పదనాలు "హీనమైనవని" శ్రీ వరదాచారిగారు చెప్పిన మాటను ఉపసంహరించుమని కోరవలెనని స్పీకరును కోరిరి. అప్పటికి అధ్యక్షస్థానంలో నుండిన డిప్యుటీ స్పీకరు ఆ పదమును ఉపసంహరించుమని గౌరవ సభ్యుని కోరిరి.

శ్రీ వరదాచారిగారు ఆమాటను ఉపసంహరించి ప్రభుత్వంవారు ఖాదీ అభివృద్ధికిని, ఆహార వస్త్రములు పంపకమునకు నియమిస్తున్న ఉత్పత్తి వినిమయ సంఘాల స్కీములు మున్నగువాటిని ప్రశంసించిరి. ఈ సభ్యుని ఉపన్యాసం ముగియకముందే అసెంబ్లీ బడ్జెటు సభ మరుసటిరోజుకు వాయిదా వేయబడినది.

ప్రజాశాంతి రక్షణ చట్టం

మదరాసు అసెంబ్లీలో సోమవారం 5 గం. ప్రధానిగారు ప్రజారక్షణచట్టం సెలక్టుకమిటీ సవరించినరీతిని ఆమోదించవలెనని ప్రతిపాదించిరి. సెలక్టుకమిటీ నివేదిక ఆలస్యంగా అందినందున సవరణలు ప్రతిపాదింప వ్యవధిచాలదు మరునాడు ఈ విషయం చర్చించుదామని ప్రతికూలపక్షి నాయకుడు ఇస్మేలుగారు సూచించగ, చట్టం మార్చి 13 లోగా గవర్నరుగారి ఆమోదం బడయవలసియున్నదని, యీలోగా కౌన్సిలులోగూడ అంగీకరింపబడవలెనని అధ్యక్షులనిరి.

మధుర కుట్రకేసు విచారణయందున్నదిగావున యీబిల్లు యిపుడు చర్చించినచో అందలి ముద్దాయిల కన్యాయం జరుగునని, చెనుక మీరాటు కుట్రకేసు జరుగుచుండగా కేంద్రశాసనసభలో అధ్యక్షులు విఠలు బాయి పటేలుగారు ప్రజారక్షణచట్టం చర్చ జరుగరాదని నిర్ణయించినారు. స్పీకరు యీ చట్టాన్ని నిలిపేమని పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు సూచించిరి.

ఆసందర్భం వేరని, మధురలోదికుట్రకేసుకాక సామాన్యంకేసనియు, మధురకేసుకి సంబంధంలేకుండా చర్చలు సాగించవచ్చని స్పీకరు నిర్ణయించెను.

ఇస్మేలుగారు చట్టానికి ప్రతికూలంగా మాట్లాడుచు, అశ్వయిజరీకౌన్సిలు అధ్యక్షులుగ న్యాయశాఖోద్యోగిని వేయమని సవరించుట మంచిదనిరి.

మహమ్మదు అలీబేగుగారు యీ చట్టాన్ని కాంగ్రెసుపార్టీసభ్యులకు వైద్యనాథయ్యరు, ఎస్. ఎస్. వరదాచారిగార్లు కూడ నిరసించియుండినియు, తాను ప్రకాశంపార్టీగాని, గోపాలరెడ్డిపార్టీగాగాని లీసుపార్టీగాగాని మాట్లాడుటలేదనియు, సాధారణస్వాతంత్ర్యానికి నష్టం కలుగును కనుక ఎదిరించుచున్నానని చెప్పిరి.

ఆర్. స్వామినాథను : కాంగ్రెసుపార్టీ అనండి.

రజాఖాను : అదంతా మాకు తెలుసు. మీరాయుడుచేయబోకండి.

సలహాసంఘాన్ని ప్రభుత్వంవారు విధిగా నియమించాలని 3 వ క్లాజులో సూచింపబడలేదని ఆలీబేగుగారునికి. టి. విశ్వనాథంగారు క్లాజులో పదాలు వివరించి, విధిగా నియమించాలనే వాటికర్థమని చెప్పిరి.

టవుసుగారు 2 వ క్లాజు, 8 వ క్లాజు, కలిపి చదువుతే విధిగా నియమించాలనే అర్థమవుతుందిగాని, వేరు అర్థంలేదని ప్రతికూలురకు తెలిపిరి. పితాపురం యువరాజాగారు చట్టాన్ని బలపరచిరి.

కమ్యూనిస్టు సభ్యులు పి. వెంకటేశ్వర్లుగారు, అశ్వయిజరీ కౌన్సిలులో ప్రభుత్వంవారు నియమించింది కాక ఎన్నికొనబడిన సంస్థలుగా నుండాలనియు, సాముదాయిక జీవనాలు విభిన్నవాదనియు, పత్రికల స్వాతంత్ర్యాన్ని గూడ యీ చట్టం అరికట్టుచున్నదనియు, యిది ఆమోదించినచో దేశంలో అరాచకం ప్రబలును గాని, చట్టాన్ని ఉపసంహరించుకొని శాంతి నెలకొల్పాలని సూచించిరి.

కాంగ్రెసు పార్టీ సభ్యులు యీ చర్చలో పాల్గొనరని ఒక పత్రికలో ప్రకటింపబడిన వార్త నిజమేనాయని సలాంగారడుగ అబద్ధమని కళా వెంకటరావుగారనిరి.

సలాం : కళా వెంకటరావుగారు తమ ముఖాన అంపరిలరపున మాట్లాడుచున్నారా?

కళా : అట్లాంటి నిర్ణయం ఏమీ జరగలేదు.

స్పీకరు: ఆ విషయం నాకేమీ తెలియరాలేదు గనుక యిక నావిషయం వివాదమునవసరం.

ఛీర్మాన్ డెజుగారు చట్టాన్ని బలపరుస్తు పోలీసువారు అధికారాలు దుర్వినియోగం చేస్తారన్నది ఒక్కటే ముఖ్యమైన ఆక్షేపణగ కనబడుచున్నది. కనుక యీమంత్రులనే అరెస్టుచేసిన పోలీసువారు యిప్పుడీ మంత్రులక్రింద పనిచేయునప్పుడు తమ అధికారాలను దుర్వినియోగంచేయ సాహసింప

(4 వ పేజి చూడుడు)



పెప్సు విషనివారక, ఆఘ్రాణగుళికలు, గొంతును బాగుచేసి, మీ యూపిరితిత్తులకు హానికరములైన క్రిములను నాశనమొనర్చును.

ఈ బిళ్ళ నోటిలో కరుగుచుండగ బయలుదేరు, ఔషధద్రవములు, ఊపిరిద్వారా, యూపిరితిత్తులలోనికి గొంపోబడి, హానికర క్రిములను నాశనమొనర్చి, మండెడుభాగములను చల్లపరచి, ఊపిరాడక పోవుటనుపోగొట్టును.

జలుబులు, పడిసెములు, దగ్గులు, ఇన్‌ఫ్లూయెంజా, రొమ్ము వ్యాధులు, ఇంకా ఇతర, శ్వాసకోశ వ్యాధులను నివారించుటకు, మిక్కిలి సమర్థమయిన ఔషధమని, పెప్సు ప్రపంచమంతట ఖ్యాతి నార్జించియున్నది.

పెప్సు తీసికొనుము.

PEPS

విషనివారక ఆఘ్రాణ గుళికలు
ఎల్లప్పుడు దగ్గర నుంచుకొనుడు.
మందు వర్తకులందరివద్ద దొరకును.

డిస్పోజల్సు

ఆపరేటన్ కామోఫ్లేజ్ వలలు వగైరా

ఆవడి, ఆర్డినెన్సు డిపోవద్ద నున్న యీ క్రింది స్టోరులనుకొని, తీసికొనిపోవుటకు సేలు వేయబడిన టెండరులు కోరబడుచున్నవి.

స్టోరులు.		మొత్తము.
1. ఆపరేటన్ కామోఫ్లేజ్ వలలు	35' × 15'	312
2. ,, ,,	35' × 35'	272
3. ,, ,,	29' × 29'	141
4. ,, ,,	25' × 12'	169
5. ,, ,,	24' × 24'	696
6. ,, ,,	ఫిన్ వైర్	15813
7. సెట్సు స్పయినర్సు		19
8. సెట్సు సపోర్టు (కొయ్యలు)		1460
9. ఆపరేటన్ కామోఫ్లేజ్ ఫ్రేమ్ ఎక్స్టెన్షన్	33' × 18'	232
10. ఆపరేటన్ కామోఫ్లేజ్ ఫ్రేమ్ ఎక్స్టెన్షన్	30' × 15'	55
11. ఆపరేటన్ కామోఫ్లేజ్ ఫ్రేమ్సు అప్‌రైట్	7'	303
12. ,, ,,	8'	47
13. ఆపరేటన్ కామోఫ్లేజ్ ఫ్రేమ్ వైర్‌రోపు	30' × 30'	24

టెండరుపైన వ్రాయవలసినది టెండరు నెం. DRC/36/18978/45
చేరవలసిన ఆఖరు తేదీ 31-3-1947 సాయంత్రము 4 గంటలు
అంగీకారమునకు ఆఖరు తెరువబడియుండెడు చివరితేదీ 1947 ఏప్రిలు 30 వ తేది

నగదుతో పైకము : ఆఖరు విలువలో 10% సొమ్ము, ఇంపీరియల్ బ్యాంకులోగాని రిజర్వుబ్యాంకులోగాని ప్రభుత్వ ఖజానాలోగాని మద్రాసులోని డిప్యూటీ రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) వారిపేర చెల్లించి, ఆ రసీదులేక చలానాను టెండరుతో చేర్చి పంపవలయును.

Con. 117 లోని మరతులననుసరించి అమ్మకములు జరుగును. నమూనా ఫారమును, మద్రాసులోని డిప్యూటీ రీజియనల్ కమిషనుగారి ఆఫీసులో చూడవచ్చును. టెండరుదారు, Con. 117 లోని మరతులను, అంగీకరించుచున్నానని, విస్పష్టముగ, వ్రాతమూలకముగ టెండరులో తెలుపవలెను.

రెండు టెండరుఫారములు గల సెట్టు 1 కి 5 రూపాయలవంతున (యీ సొమ్ము వాపసుచేయబడదు.) నగదుగానాని మనియార్డరుద్వారాగాని చెల్లించి, మద్రాసులోని డిప్యూటీ రీజియనల్ కమిషనర్‌గారినుండి, ఖాళీటెండరు ఫారములను బడయదచ్చును.

డిప్యూటీ రీజియనల్ కమిషనర్, (డిస్పోజల్సు) యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్‌ప్లనేడు, మద్రాసువారి చిరునామాకు టెండరులు పంపబడవలెను. టెండరు వ్రాతిగగాని కొంతభాగంగాని, వారి యిష్టానుసారము కేటాయించు నధికారము వారికి కలదు. అట్టి వారి నిర్ణయమే ఖాయమయినదిగా వుండును.

స్థలముపద్దనే డెలివరీయివ్వబడును. ఆఖరులంగీకరింపబడిన 15 రోజులలోపుగ స్టోరులను తీసికొనివాహనాలు పంపకావలెను.

మద్రాసులోని డిప్యూటీ రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) గారికి దరఖాస్తు చేసి స్టోరులను చూచుటకు అనుమతిపత్రములు బడయవచ్చును.

రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) సదరన్ సర్కిలు
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు, ఎస్‌ప్లనేడ్, మదరాసు.

శ్రీవిస్-ఆల్మా
తలనూనె

తలయందలి చుండుగులలను పోగొట్టి కురులను మృదువుగా పెంపొందించును. ఇందు సువాసన సుగుణము రెండును గలవు.

యస్. విశ్వనాథం & కంపెనీ,
44, బందరువీధి, మదరాసు.

హిందూస్తాన్ బైసికిళ్లు



సోల్ డిస్ట్రిబ్యూటర్లు: మదరాసు రాజధాని, మైసూరు, నైజాము, తిరువాంకూరు, కొచ్చిన్ సంస్థానములకు
జై హింద్ ఏజన్సీస్, (బెజవాడ) లిమిటెడ్
గాంధినగరము — బెజవాడ.

ప్యాంటు దండలేద చూడుడు.

కంట్రోలు ధరలు:

స్టీల్‌సిడిల్స్	200 ఒక్కటి	రు 1/4
బ్రాండెడ్‌కనక్	100 ఒక్కటి	రు 1/-
గోల్డెన్‌కనక్	100 ఒక్కటి	రు 2/-

ఇండియాలో సోల్ ఏజెంట్లు:
స్కాట్ అండ్ పిన్‌స్టాన్ లిమిటెడ్., 11, బ్రిటిష్ ఇండియా స్ట్రీట్, కలకత్తా.

J. STEAD & CO. LTD. SHEFFIELD, Eng.

కుష్ఠు బొల్లి
నుబరోగాదులకు సూచర్ గ్యారంటీ చికిత్సపొందుడు. వివరములకు: యస్. నుబ్బారెడ్డి అండ్ కో., గోపాలపురం, తూర్పుగోదావరి (Via)తణుకు. M. S. M

ఎ. వి. నిలయంవారి "లుకోరియా క్యూర్"
స్త్రీ గర్భాశయ సంబంధమైన సమస్త వ్యాధులను నివారించి ఆరోగ్యవతులుగను, సంతానవతులుగను చేయుటలో సాటిలేని దివ్యౌషధము.
90 మాత్రల ప్యాకెట్టు రు. 2-8-0. — ప్యాకింగ్ పోస్టేజి అదనం.
ఆయుర్వేద వైద్యనిలయం,
రామానాయుడుపేట, — మచిలీపట్నం.
అన్ని మందులషాపులలో దొరుకును.

ప్రేమ్ నూళ్లు
5,00,000 కండెలు — గట్టిదనమునకు, నమ్మకమునకు యెక్కువ పరీక్ష — 80 నెంబరు వరకు.
చేయబడి మధుర మిల్సు నూళ్లు వాటి నాణ్యతవలన శ్రేష్ఠమైనవిగా రుజువుచేయబడినవి.
మధుర మిల్సు కంపెనీ లిమిటెడ్.
మిల్లులు
మధుర, ట్యూటికొరిన్, అంబాసముద్రము
మేము సప్లయి చేయునవి
నేత, అల్లిక ఫ్యాక్టరీలకు అన్నిరకముల గ్రే యారన్సు.
మేము నేత నేయుము.
మా ప్రత్యేకతలు:
ఒంటినూలు - జంటనూళ్లు - చీజ్ యారన్సు
పడుగునూలు - కోకయారన్ - కార్డుయారన్
కోంబుయారన్సు - వగైరా.
మేనేజర్సు:
మెసర్సు ఏ. అండ్ ఎఫ్. హార్వే లిమిటెడ్,
మధుర.
ప్రస్తుతము నూలు పంపకము కంట్రోలు చేయబడినది. నూలు అవసరములకు మీ రాష్ట్రము లేదా సంస్థానములోని టెక్స్‌టైల్ కంట్రోలు అధికారులకు దరఖాస్తు పెట్టుకొనవలెను.

రూ. 5000 - బహుమతి
"ఆటోజెన్" (విటమిన్ టానిక్) 24 గంటలలో జీవశక్తినీ, బలాన్నీ ఆశ్చర్యకరంగా పెంపొందించును. దీన్ని సేవించిన స్త్రీపురుషులు 15, 20 సంవత్సరములు తేలికగా కన్పింతురు. శక్తిహీనత, అల్పజ్ఞాపకశక్తి, శారీరక దౌర్బల్యము, అపరిశుద్ధ రక్తము, చర్మవ్యాధి, నిద్రాభంగము, నిద్రాహీనత—వీటిలో దేనివల్ల బాధపడుచున్నను ఇంగ్లండులో సూపర్ లేబరేటరీ లిమిటెడ్ వారిచే కనిపెట్టబడి, ప్రొఫెసర్ ఏ. సి. సార్కర్ గారి స్వంత ఆజమాయిషీక్రింద తయారుచేయబడిన ఆటోజెన్ (టానిక్)మీకు క్రొత్త ఆకలి కలిగించును. మంచి ముఖము, హృదయపుష్టి, రక్తశుద్ధి, ఎనుబకపుష్టి లేని లతులకొలది హతభాగ్యులకు, యిది దివ్యఔషధమైన మహోపకారముగా పనిచేసినది. ఆటోజెన్ వుపయోగించడంవల్ల నీస్వరూపంలో ఆకస్మికమైన మార్పును చూడగలవు. ఇది ముఖలావణ్యమును పెంచి, తూకమును హెచ్చించి, నేత్రములలో క్రొత్త కాంతిని నెలకొల్పి, చెక్కిళ్లలోనూ, పెదవులపైనూ సులభరంగును చేకూర్చును. అతి దూరపులందుకూడా అనుదినమూ 1 పౌను చొప్పున తిని అరిగించుకొనుటకు తగినంత ఆకలిని పెంపొందించును. గొప్పశాస్త్రవేత్తలు అనుభవశాలురైన వైద్యులూ, యీ కొత్తప్రభావమునకు ముగ్ధులైనారు. దీన్ని పుచ్చుకొన్న శీఘ్రమే యురకపడినాడు. నీవు మరీ సన్నగావుంటే యిది పుచ్చుకొనుట మొదలుపెట్టిన వారంరోజులలో నీ తూకము 5 నుండి 10 పౌనుల వరకు పెరుగును. మృదులమై నల నవలాడే నీ చిన్నగాటి చర్మసౌకుమార్యమును సంపాదించగలవు. వెంటనే "ఆటోజెన్" సేవించుట ఆరంభించి, ఇలిమిడనై ఆరోగ్యశాలివై యువకుడవై శతాయుష్కుడవగుము.
"ఆటోజెన్" సామర్థ్యశక్తి బలపరుచుటకు యివ్వబడిన ఆరోగ్యశాస్త్రపత్రికలు, అపరిశ్రమములని ఋజువుపరచువారికి రూ 5,000 బహుమతి యివ్వబడును. పుచ్చుకొంటలిన వర్ధనులతో కూడా నిసా 1 కి జెల రూ 5 మాత్రమే. (పాల్కింగు, తపాలాఖర్చులు ప్రత్యేకము) ఆర్డరు పంపునపుడు అంగ్లములో మీ పేరు, చిరునామా స్పష్టముగా పెద్ద అక్షరములతో విడిగా వ్రాయుడు.
పెద్ద కెమిస్టులందరి వద్దను, స్టోరులలోను దొరకును.
గమనిక:—ప్రత్యేకరణము బల్లనైనా మీ కెమిస్టు, "ఆటోజెన్" మీకు అందించలేకపోయినచో, వారికి మా యీ క్రింది ఇండియా ఆఫీసుకు వ్రాయుడు
THE OTOGEN DEPOT,
India Office,
27, Nicholson Road, LAHORE

మదరాస్ అసెంబ్లీ

(శివ పేజి తరువాయి)

రనియు, చట్టం చాల అవసరమనియు చెప్పిరి.

కె. వి. రామస్వామిగారు చట్టాన్ని బలపరచిరి.

ప్రధాని జవాబు

ప్రధాని చెప్పుచు బదులు చెప్పుచు, అడ్డెన్సులో ఆక్షేపణీయాంశాలను తీసివేసి పరిష్కారమని చెప్పిన మాటప్రకారం, పలహారంగృహాలను నియమించాలను క్లాజులన్నిటిలో చేర్పించితిమనిని. ఇటువంటి ప్రజారక్షణ చట్టములందు యితర రాష్ట్రాలలో కానట యిటువంటి క్లాజులేదు. విచారణలేక నిర్బంధమునం దుంచబడినవారికి యిది ప్రత్యేక రక్షణగా ఇంగ్లాండులో న్యాయశాస్త్రవేత్తలు చెప్పియున్నారు. ఈ క్లాజు ఆర్డినెన్సు రూపాన్నే మార్చేసినది. నిర్బంధింపబడినవారికి తమ డిఫెన్సంతా సాక్షికి విచారణసంఘం ఎదుట తెలుపుకోడానికి పూర్తిగ అవకాశమివ్వబడింది. కమ్యూనిస్టుసభ్యుడుకూడ సెలక్టుకమిటీలో యీ విషయ మంగీకరించెను. కాని యిక్కడ మాట్లాడుట ప్రారంభించేసరికి ఆ విషయం మరిచిపోతాడు. (నవ్వు), మరోముగ్గురు సభ్యులుకూడ చట్టాన్ని సవరింపజూచిరి. కాని అనవసరమని తోచి, సెలక్టు కమిటీలో చట్టం ఏకగ్రీవంగా అంగీకరించబడెను. కనుక వీనిలో ఆక్షేపించుట కేమీ లేదనిరి.

సెలక్టుకమిటీ నివేదిక ఓటునకు పెట్టగా అంగీకరించబడెను. సభ మంగళవారానికి వాయిదా వేయబడింది.

ప్రశ్నోత్తరాలు

(సోమవారంప్రశ్నల కాలంలో శ్రీకే. మణ్ముగంగారు పోలీసు శాఖలో ఎందరు హరిజన్, సబ్ ఇన్‌స్పెక్టర్లు, సర్కిలు ఇన్‌స్పెక్టర్లు ఉన్నారో తెలుపుమని కోరిరి.

ప్రధాని ప్రకాశంగారు ప్రత్యుత్తరమిస్తూ మెడిక్యూలు జాతికి చెందినవారు 49 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లును ఒక సర్కిలు ఇన్‌స్పెక్టరు ఉన్నట్లు చెప్పిరి.

హరిజన్ సబ్ ఇన్‌స్పెక్టరుగానున్నవారిని సర్కిలు ఇన్‌స్పెక్టరులుగా ప్రొమోషన్ చేయరాదాయని శ్రీనాగప్పగారు అడుగగా నిబంధనలు అనుసరించి జరుగునని ప్రధాని చెప్పిరి. అనుబంధ ప్రశ్నలకు ప్రత్యుత్తరమొసగుతూ కుల భేదములను పాటించకుండా నిబంధనలు అనుసరించుచు మసుగనియు, హరిజనులకు సాధ్యమైనంత దోహదమివ్వ ప్రయత్నము గావింపబడుననియు ప్రధాని శ్రీ ప్రకాశంగారు చెప్పిరి.

లంచగొండితనము దుర్నీతి నిర్మూలన నిమిత్తము నియమింపబడిన సిబ్బందిగూర్చి ప్రశ్నలకు సమాధానముగా 5 గురు గౌరవమయిన వ్యక్తులు ఖిర్యాదుమీద అవినీతిగా వ్యవహరించు ఉద్యోగి పైచర్యతీసుకోడం జరుగవచ్చునని ప్రధాని చెప్పెను. అట్టి కేసులేమయినా ప్రభుత్వంవారికి తెలియవచ్చినదా యని అబ్దుల్ హమీద్ ఖాన్‌గారు అడిగిరి.

ప్రధాని: అట్టి కేసులు ప్రభుత్వానికి యిప్పటికి తెలియరాలేదు. అవినీతి నిర్మూలనశాఖ చేస్తున్న పనులగూర్చి ప్రస్తుతం వివరాలేమీ తెలుప వీల్లేదనియు ఆలాచేయటానికి తరువాత సమయం రావచ్చుననియు వారు చెప్పిరి. టెక్సుటయిల్ శాఖ తదితర శాఖలన్నిటిలో కూడా యీ సిబ్బంది విచారణ సాగిస్తున్నదని కూడా ఆయన తెలిపెను.

ఈసిబ్బంది మంత్రుల చర్యలనుకూడా గమనించుచుందురా అని ఒక సభ్యుడు అడుగగా కొందరు మంత్రులు ఒకచోట సభచేస్తూవుండగా ఒక సి. ఐ. డి. బల్లక్రిందనుండి గమనించుచుండిన్లు ప్రధాని చెప్పెను.

టెక్సుటైలు అసిస్టెంటు ఇన్‌స్పెక్టరులు

టెక్సుటైలు, కమర్షియల్ టాక్సు మున్నగు శాఖలలో ముస్లిములకు ప్రాతినిధ్యంగూర్చి అడిగిన ప్రశ్న సందర్భమున అనేక అనుబంధప్రశ్నలు వేయబడినవి.

అసిస్టెంటు టెక్సుటైలు ఇన్‌స్పెక్టింగు ఆఫీసర్లుగా యిటీవల నియమితమైనవారిలో కాంగ్రెస్ అభిమానస్థులే ఉన్నారుగదా యని వేరే పార్టీలవారికి అందు అవకాశం యివ్వడం లేదా యని వేయబడిన ప్రశ్నకు సమాధానంగా ఆ ఉద్యోగాలు కాంగ్రెస్ అభిమానస్థులకు మాత్రమే యివ్వలేదని ప్రధానిగారు చెప్పిరి.

ఇతర పార్టీలవారికి ఆ ఉద్యోగాలు యివ్వడమనునా యనే ప్రశ్నకు సమాధానంగా ఇతర పార్టీలకు చెందినవారిని నియమించనియ మించుటకు ఆక్షేపణ లేదని ఆయన అన్నాడు.

సలాం:—యెయిలుకు బల్లి కాంగ్రెసువాది అవడమే యీ ఉద్యోగానికి ప్రధాన అర్హతయా?

ప్రధాని:—అంతమాత్రం కాదు.

పి. నటేశన్:—టెక్సుటైలు కమిషనరుగా నున్న ఐ. సి. యస్. ఉద్యోగులు టెక్సుటైలు వ్యవహారాలలో బాగా అనుభవం గల ఒక వ్యక్తిని ఆ పదవికి నియమించరాదా?

ప్రధాని: ఆవిషయమును ప్రభుత్వం ఆలోచించును.

మగనర్సులు

ఆడనర్సుల సంఖ్య వారివేతనాలు గూర్చి శ్రీ జి. కుమారస్వామిగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రజారోగ్యశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ వి. యం. రామస్వామిగారు ప్రత్యుత్తరం చెబుతూ మదరాసులో 32 మంది మగనర్సులు 20గ ఆడనర్సులు ఉన్నారని రాష్ట్రంలో మొత్తంమీద 454 మంది పైచెలుదురు కాలవారు ఉన్నారనియు చెప్పిరి.

వారు వైద్య డిప్లమా పరీక్షను ప్యాస్ అవడానికి వసతులు యివ్వరాదాయని శ్రీ కె. వి. రామస్వామిగారు కోరగా ఆ విషయమును ప్రభుత్వం ఆలోచించునని సమాధానం తెలుపబడెను.

స్వాభావికముగా స్త్రీలు పరిచర్యకు తగినవారు కాబట్టి వారినే పూర్తిగా యీ నర్సింగుపనికి నియమింపరాదాయని శేషగం అమిరుద్దీన్‌గారు అడిగిరి. నర్సులుగా తయారయ్యే స్త్రీలసంఖ్య తగినంతగా లేకపోవడంవల్లనే మగనర్సులు నియమించి పనిజరుపవలసి వస్తున్నదనియు అవసరం బట్టే యీ పద్ధతి సాగుచున్నదనియు సమాధాన మివ్వబడెను.

యస్. నాగప్ప: స్త్రీలు పురుషులయందలను, పురుషులు స్త్రీలయందలను దయకలిగియుండే కారణమున మగనర్సులను ఆడవారైన రోగులవద్ద ఆడ నర్సులను మగవారివద్ద ఉంచరాదా?

జవాబు: అట్టిది సాధ్యపడదు.

ప్రభుత్వ వస్త్రవిభాగం మిల్లులవినియమయి శ్రీ ఏ. బి. శెట్టిగారు అడిగిన ప్రశ్నకు కార్మికమంత్రి శ్రీ వి. వి. గిరిగారు సమాధానం చెబుతూ మదరాసు ప్రభుత్వం మరకదుర్లను యిచ్చివేయుటకు నిశ్చయించినదనియు, కొత్తమిల్లులను స్థాపించుటగాని ఉన్నవాటిని అభివృద్ధిచేయుటగాని ప్రభుత్వం తలపెట్టుట లేదనియు చెప్పి ప్రభుత్వ వస్త్రవిభాగం నిమయమయి బడ్జెటుచర్చ సమయంలో దీర్ఘంగా చర్చ సాగింపవచ్చునన్నారు.

యుద్ధానంతర అభివృద్ధి స్కీము-ను చాలా ప్రభుత్వం ఆలోచించి అందుకు 5 ఏండ్ల ప్రణాళిక నొకదానిని నిర్ణయించి యున్నట్లును ఆవ్యవహారాలన్నిటిని ఒక కమిటీ నిర్వహిస్తున్నదనియు ప్రధాని యీ విషయమయి ప్రశ్నలకు జవాబు చెప్పిరి.

హిందువూరు విద్యుచ్ఛక్తి స్కీము

చెన్నపురి, మార్చి 3: హిందువూరు మునినిసిపాలిటీవారి విద్యుచ్ఛక్తి కారాగారాన్ని కొని మైసూరు ప్రభుత్వంవద్దనుంచి విద్యుచ్ఛక్తి సప్లయి చెయ్యాలని చెన్నరాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆరంభంలో రు4,92,000ఖర్చు అవుతుంది. మొత్తం 10 సంవత్సరాలలో ప్రభుత్వం రు 9,75,000 ఖర్చుపెట్టవలసి వుంటుంది.

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 4:

వేరుసెనగ: (531 పౌ 1-కి ఎక్సు కోస్టా గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్ (సేల్స్‌టాక్సుతో సహా) పప్పు కంట్రోల్ వెల 80-10-0.

వేరుసెనగనూనె: ఇంగ్లీషుకాండి (500 పౌనుగలది.) 1-కి చెక్కురకం ఎక్సుపెల్లర్ (సేల్స్‌టాక్సుతో సహా)మదరాసు, కంట్రోలువెల 202-0-0.

టెంకాయనూనె 38 పౌనుగలబ్బా...ఆముదం మిల్‌డిలెవరి ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది రు. 305-0-0 చక్కెర 8¼ మణుగులు "లోపాట్"58-11-6,9మణుగులు "సగౌలి" 64-9-0.

బంగారు-వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి ఎడ్వర్డు బొమ్మ వెల 68-8-0 పెట్లాబంగారు తులం 103-0-0 మూసబంగారు 102-2-0 సీమ వెండి తులం 100 కి (రెడి) 160-0-0 తులం వెండి 1-కి 1-10-0.

న్యూయార్కు దూది మార్కెటు

న్యూయార్కు, మార్చి 3:

మార్చి	34.30/34.30	మే	33.30/33.30
జూలై	31.40/31.42	అక్టోబరు	28.84/28.84
డిశంబరు	28.06/28.06	జనవరి	27.81/27.81
మార్చి	27.65/27.65	మే	27.19/27.19
జూలై	26.65/26.65		

మిడ్లింగ్ హాజరు 34.55

మే	(గరిష్టధర)	33.32
	(కనిష్టధర)	33.05

మార్చి వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	33.30
ముగింపు వెల	33.30

నోటీసు
మద్రాసు స్మాల్ కాజ్ కోర్టు
దావా నెం. 4079 ఆఫ్ 1946
వాది:-పి. కొండప్పనాయుడు.
ప్రతివాది:-పూసపాటి వెంకటరెడ్డి, బ్రాహ్మణకాక అగ్రహారం, కాకలి తా॥ నెల్లూరు జి॥
ఇందువల్ల తెలుపునదేమనగా, 22-12-43 నేది ప్రామిసరీనోటు, తాలూకు రాకీ రు47-12-0 రాబట్టి కొనుటకు వేయబడిన పైదావా 10-3-47 న్యాయబద్ధమైనదని యెడుట విచారణకై నాయిదా వేయబడినది. పి. వెంకటేశంచెట్టి, వాది రు॥ అడ్వకేటు.

LEPROSY & LEUCODERMA
Acute or chronic - partial or all over the body, treated successfully by our safe sure world-wide reputed Herbal home-treatment in four weeks Particulars on request,
KAMALA WORKS (A. P.)
Panchpota, Bengal.

మహిసిద్ధి దాతా కవచం
యోగి యోగీశ్వరి కోరినట్లు పంపబడుచున్నవి. లక్షరూపాయలు ఖర్చుపెట్టినా, జీవితము ధారపోసినా, సాధింపలేని పని యీ కవచం ధరిస్తే సాధింపవచ్చును.
అష్టధాతు కవచం... రు 7-12-0
బంగారు కవచం ... రు 15-12-0
జాబులు ఇంగ్లీషులో వ్రాయుడు.
SHRI JOGI ASHRAM,
P. O. Katrisarai (Gaya).

నెలకు రు. 500 సంపాదించు
కమిషన్ పద్ధతిమీద మాధ్యాన్నీ వస్తువులకు ఏజెంట్లు కావలెను. కమిషన్ 50% వరకు నివ్వబడును. శాంపిల్ బాక్సు వెల రు 6/9/-. ఏజన్సీ షరతులు, వస్తువులపట్టిక 'శాంపిలు బాక్సు'లో పంపబడును.
గమనిక:-50 మంది లోకల్ డీలర్ల చిరునామాలను మాకు తెలియజేసినవారికి తగు బహుమానములు ఈచిత్రం. జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.
FANCY GOODS STORES (A.B.C)
Golden Temple, Lahore. 3(2-72)

కుష్ఠు ★ బొల్లి
తగైరా మీహమ్మదు. సెగ సవాయి వ్యాధులకు క్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితం. కే. వి. రెడ్డి ప్రొప్రయిటరు, వి. రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురం. తూర్పుగోదావరిజిల్లా.

కావలెను
ఈ క్రింది జిల్లాలలో, ఆకర్షకములైన మరకులవినూత్న సౌందర్యరిడ్రజెంటేటివులుగా పనిచేయుటకు, పలుకుబడి, సామర్థ్యముగలవారు కావలెను.

విశాఖపట్టణము	అనంతపురము	కడప
గంజాము	బళ్లారి	కర్నూలు

నైజామ్సు డొమినియనులు
వివరములకు:
శ్రీ పి. సత్యనారాయణ,
ఇన్‌స్పెక్టర్, 3/197 యిన్నీసుపేట, రాజమండ్రి
లేక
సౌత్ ఇండియా కో-ఆపరేటివు ఇన్‌సూరెన్సు సొసైటీ లిమిటెడ్
పో. బాక్సు నెం. 182, మదరాసు 1.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్.
మదరాసు.

అనుమతి పొందిన మూలధనము ...	రూ	1,00,00,000
జారీచేసిన, చందవేయబడిన మూలధనము	రూ	71,10,900
చెల్లించిన మూలధనము	రూ	51,67,608
రిజర్వు నిధి	రూ	61,50,000
డిపాజిట్లు	రూ	17,38,00,000

బ్యాంకు హెడ్ ఆఫీసు బ్రాంచీలు 3 నుండి 6 నెలలవరకు రు 10,000 అంతకు మించిన మొత్తములను, యిప్పుడు దిగువ వడ్డీ రేటుప్రకారము అంగీకరించును.
3 నెలలు - సం॥ 2¼%
4 & 5 నెలలు - సం॥ 2½%
6 నెలలు - సం॥ 2¾%
1947 సెప్టెంబరు 30-వ తేదీ వరకు యీ డిపాజిట్టుకూడ నిలువయుండనీయబడదు.
(బోర్డు వారి అనుమతి)
ఎస్. గోపాలయ్యర్,
సెక్రటరీ.

మనసారవేందిని
ఎరుపు, తెలుపు, నలుపు, పసుపుమరకలు, మరకలు మనుమవ్యాధులను అందించును. ధీపా రు 2-4-0 అనుపానమునకు వందిని రు 1/- ప్రత్యేకం. వి. ఆర్. పి. అండ్ కంపెనీ, శ్వేదవనాలు, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

ఆలస్యమైన బహిష్టు!
అందోళన చెందకుము. "హి స్టోరిన్" బిళ్లలు వాడినచో, ఒకరోజులో చక్కపడుతుంది. వెల రూ 2/- మాత్రమే. పోస్టుఖర్చు వేరు.
BIMAN CHEMICAL WORKS
115/3, Cornwallis Street Calcutta.

రసాయనిక శాస్త్రముయొక్క అభివృద్ధి ①

రసాయనిక శాస్త్రముయొక్క మూలము అనేక ఇతర శాస్త్రములకు మునుపే ఏర్పడినట్లు చరిత్ర సంబంధమైన గ్రంథములనుండి తెలియుచున్నది. బహుపురాతన గ్రంథములలోను లోహములను కరగించుట, రసములను కాచుట, అద్దములను తయారుచేయుట మొదలగు ముఖ్య రసవాద సంబంధమైన పనులు చెప్పబడియున్నవి. చైనా, ఇండియా, ఈజిప్టు మొదలగు దేశముల పురాతన గ్రంథములలో క్రీ. శ. 500-1000 లో రసాయనికశాస్త్ర సంబంధమైన ప్రయోగములకు అన్వయములున్నవి. అవి ప్రస్తుతపు రసవాద శాస్త్రముయొక్క ఉత్పత్తి అనినను, అకాలపు ఉద్దేశము ఇతర లోహములను బంగారు చేయుటకును, వ్యాధివొందక యుండుటకు ఔషధములు కనిపెట్టుటకు మాత్రము యుండినను ఆ శాస్త్రీయులకు తగుమైన ఫలము లేకున్న, అంత ఉత్సాహముతో కలను వృద్ధిచేయుటకు తోచియుండదు.

ఈ బంగారు చేయు విద్య తూర్పు ప్రదేశములయందు పురాతనమైనది. క్రీ. పె. 100 సంవత్సరములో చైనాదేశములో పాదరసమునుండి బంగారు తీసినట్లు తెలియుచున్నది. చైనాదేశపు రసవాదశాస్త్రజ్ఞ "జనిసుడు" పే-పో-యాంగొ క్రీ. శ. 100 లో వసించెను. క్రీ. శ. 300 లో గొప్ప పేరుచెందిన ఇండియా రసవాద శాస్త్రజ్ఞుడు, నాగార్జునుడు నివసించుచుండెను. జబీర్ ఇబిన్ హయ్యాన్ అను ముస్లీము రసాయనిక శాస్త్రజ్ఞుడు క్రీ. శ. 700-800 లో యుండెను. ఇబిన్ సక్రయ్యా అల్-రసీ క్రీ. శ. 866 లో జనించెను. ఈ పేరులు మిక్కిలి మున్నతముగా లేకపోయినను రసాయనిక శాస్త్రపు పరిశ్రమ ఐరోపా ప్రదేశముకంటె తూర్పు దేశములో పెక్కు శతాబ్దములకు మునుపే అనుష్ఠించినట్లు నిశ్చయముగ తెలియుచున్నది.

ICI
ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీసు (ఇండియా) లిమిటెడ్.
కలకత్తా, బంబాయి, మద్రాసు, న్యూఢిల్లీ, కరాచి, రంగూను, కొలంబో.

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T., Madras